జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి మంగళవారం 2 సెప్టెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 263 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ప్రజల కోసం 30 ఏళ్లుగా విశ్రాంతే తీసుకోలేదు

- అయినా అలసిపోయినట్టు ఎప్పుడైనా కన్పించానా..?
- పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదు... ప్రభుత్వ బాధ్యత
- ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు... ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ
- జగన్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి
- సీఎం చంద్రబాబు



**రాజంపేట**

పేదల కోసం నిత్యం పని చేయాలి.. సంక్షేమం అందించాలి.. అందరి భవిష్యత్ బాగుండాలనే నిరంతరం ఆలోచిస్తున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన రాజంపేట నియోజకవర్గంలో పర్యటించి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రాజంపేట మండలంలోని బోయనపల్లి గ్రామ సరిహద్దులో ఉన్న దోబీఘాట్‌లను తనిఖీ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 63,61,380 మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి రూ.2,746.52 కోట్లు విడుదల చేశాం. దోబీ ఘాట్లో షెడ్లు కావాలని.. బట్టలు ఆరేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని కోరిన - మిగతా3లో



## సెప్టెంబర్ ఆఖరిలోగా ఏపీపీఎస్సీ పరీక్షల ఫలితాలు

- ఓఎమ్మార్ షీట్‌ను అభ్యర్థులు సక్రమంగా పూర్తి చేయాలి
- కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు

**విజయవాడ**

అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా - మిగతా3లో



## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు

- కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి
- కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారు
- ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పనీ చేస్తోంది
- ప్రస్తుతం న్యూఢిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది



## 'సర్'పై నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి

- అభ్యర్థనలు, ఫిర్యాదులకు డెడ్‌లైన్ అనేది అవసరం లేదు
- ఓటర్ల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించడానికి సీఈసీ విధించిన డెడ్‌లైన్ గడువు సెప్టెంబర్ 1 తేదీని పొడిగించాలి
- నామినేషన్ చివరి తేదీ వరకూ కూడా అభ్యంతరాలను స్వీకరిస్తాం

# తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయం



- పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయి
- చంద్రబాబు విజనరీ నేత. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందడుగు
- రైతు బజార్లు ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్ ప్రారంభం, మీసేవా కేంద్రాలు ఏర్పాటు ఇలా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేశారు
- ముందుచూపుతో దూరదృష్టితో అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు

**అమరావతి**

ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని.. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయమని కీర్తించారు. - మిగతా3లో




## అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా

- జులైలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో 31.4 శాతం వాటాతో రష్యా అగ్రస్థానంలో నిలిచింది
- ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మాస్కో రూ.31,775 కోట్ల మేర చమురు అమ్మకాలు నమోదు నమోదు
- 150 కోట్ల మంది చమురు అవసరాలకు తమకు చౌక ఇంధనం ముఖ్యం



## అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం

- ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలి
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు
- రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది.

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి

- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల
- ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదు
- 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు
- "గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు.



**విజయవాడ**

గత వైకాపా, నేటి కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్టును 'అనాథ ప్రాజెక్టు'గా మార్చాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదన్నారు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని మండిపడ్డారు. ఐదు గ్రామాలు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. "గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో మూడేళ్లు గడిపారే తప్ప తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన వారి - మిగతా3లో

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !

- షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు
- టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు
- ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్స్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు




# భాజపా నాయకులు కింగ్ మేకర్ కావాలి



- రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్ఠం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం
- భాజపా చీఫ్ పీవీఎన్ మాధవ్
- మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రేణులకు పిలుపు
- "కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పార్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది.
- కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదవులు తెచ్చుకోవాల్సిన అవసరముంది

**రాజమహేంద్రవరం**


రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్ఠం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఏపీ భాజపా చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి విస్తృతసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. "మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. "కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పార్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది. కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదవులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నాయకులు కింగ్/కింగ్‌మేకర్ కావాలి. ప్రజాక్షేత్రంలో పార్టీ నాయకులు తిరిగి ప్రజల సమస్యలకు పరిష్కారం విషయంలో చొరవ చూపాలి. కేంద్ర, రాష్ట్ర కూటమిప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.15వేల - మిగతా3లో

# 'సర్'పై నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి



**న్యూఢిల్లీ:** బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ అంశానికి సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్సిటివ్ రివిజన్(సర్)పై గందరగోళ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో సోమవారం, సెప్టెంబర్ 1వ తేదీ) సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. ఓటర్ల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించడానికి సీఈసీ విధించిన డెడ్‌లైన్ గడువు సెప్టెంబర్ 1 తేదీని పొడిగించాలంటూ బీహార్ రాజకీయ నాయకులు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ఏర్పాటు చేసిన 'సర్' నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి ఏర్పడిందని వ్యాఖ్యానించింది. 'సర్' అంశానికి సంబంధించి గందరగోళ పరిస్థితులు చక్కబడాలంటే రాజకీయం పార్టీలు తమను తాము యాక్టివేట్ చేసుకుని సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేయాలని సూచించింది. అభ్యర్థనలు, ఫిర్యాదులకు డెడ్‌లైన్ అనేది అవసరం లేదని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా అభిప్రాయపడింది. అభ్యర్థనలకు సెప్టెంబర్1 వ తేదీ చివరి తేదీగా ఉన్నప్పటికీ క్లెయిమ్‌లు, అభ్యంతరాలు, దిద్దుబాట్లను దాఖలు చేయడం వంటి అంశాలకు సంబంధించి ఈసీ నిర్దేశించిన డెడ్‌లైన్ ముగింపు తేదీ తర్వాత కూడా పరిగణలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు తమ ఉత్తర్వులో పేర్కొంది. ఇందుకోసం ప్రత్యేకంగా డెడ్‌లైన్ పొడిగింపు తేదీ అంటూ ఏమీ అవసరం లేదని తెలిపింది. ఫలితంగా అభ్యంతరాలను యథావిధిగా స్వీకరిస్తామని కోర్టుకు ఈసీ హామీ ఇచ్చింది. నామినేషన్ చివరి తేదీ వరకూ కూడా అభ్యంతరాలను స్వీకరిస్తామని సుప్రీంకోర్టుకు సీఈసీ తెలిపింది. అదే సమయంలో పారా లీగల్ వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వీసెస్ అథారిటీకి కోర్టు ఆదేశించింది. ఓటర్లకు సహాయం చేసే క్రమంలో పారా లీగల్ వాలంటీర్లను నియమించడమే సరైనదిగా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పారా లీగల్ వాలంటీర్లు ఇచ్చే రిపోర్ట్‌ను జిల్లా స్థాయి జడ్జిలు సమీక్షించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఫిర్యాదులకు ఆధార్‌ను ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఉపయోగించవచ్చని, కానీ అది పౌరసత్వం నిర్ధారణకు కాదని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇకాగా, బీహార్‌లో 'సర్' తొలగించిన 65లక్షల ఓట్లతో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం హీటెక్కింది. దీన్ని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం కుట్రగా అభివర్ణించింది. ఇది ఎన్నికల కమిషన్‌తో కలిసి కేంద్రం చేస్తున్న ఓట్ చోరీ అంశంగా ఆరోపణలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఓట్ అధికార్ యాత్ర పేరుతో ఇప్పటికే బీహార్‌లో రాహుల్ గాంధీ యాత్ర చేశారు. మరొకసారి ఇదే అంశానికి సంబంధించి ఇండియా కూటమి పెద్ద ఎత్తున నిరసనకు సిద్ధమైంది. నేడు ఓట్ అధికార్ యాత్ర పాట్నాలో ప్రారంభమైంది. 'సర్'లో ఎన్నో అవకతవకలు ఉన్నాయని, దానిని తిరిగి నిర్వహించాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది.

# గ్లోబల్ గవర్నెన్స్ ప్రతిపాదన చేసిన చైనా అధ్యక్షుడు.. మద్దతు తెలిపిన పుతిన్




తియాంజిన్: షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ మాట్లాడారు. గ్లోబల్ గవర్నెన్స్ ఇన్సియేటివ్ కోసం ఆయన ప్రతిపాదన చేశారు. చైనాలోని తియాంజిన్‌లో ఎస్‌సీవో సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా పరిపాలనా వ్యవస్థను సమాంతరంగా చేసేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిన్‌పింగ్ తెలిపారు. మానవత్వ భవిష్యత్తు కోసం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. జీజీఐ ప్రతిపాదన కోసం ఆయన అయిదు సూత్రాలను తెలిపారు. సార్వభౌమ సమానత్వం కోసం కట్టుబడి ఉండాలన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. బహుళ జాతీయ వాతాన్ని అనుసరించాలన్నారు. ప్రజా కేంద్ర వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. వాస్తవమైన చర్యలను తీసుకోవడంపై ఫోకస్ పెట్టాలని జీ జిన్‌పింగ్ అన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ అంశంలో చైనా చేసిన ప్రతిపాదనకు రష్యా మద్దతు తెలిపింది. పక్షపాతం లేనటువంటి ప్రపంచ సుపరిపాలనా వ్యవస్థను రూపొందించే అంశంలో చైనాకు అండగా నిలవనున్నట్లు రష్యా చెప్పింది. ఈ ప్రయత్నంలో చైనాకు సహకరించనున్నట్లు పుతిన్ తెలిపారు. ఎస్‌సీవో సమావేశాలకు ప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారని, దీని ఆధారంగా అందరికీ నిజమైన ఆసక్తి ఉన్నట్లు అర్థమవుతోందని పుతిన్ పేర్కొన్నారు. 2001లో ఎస్‌సీవో ఏర్పాటు తర్వాత యురేసియన్ దేశాల్లో శాంతి, సామరస్యం వెల్లువిరిసిందన్నారు. గ్లోబల్ గవర్నెన్స్ వ్యవస్థ ఏర్పాటులో ఎస్‌సీవో ముఖ్య భూమిక పోషిస్తుందని ఆశిస్తున్నట్లు పుతిన్ తెలిపారు.

# అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా




**ఇంటర్నెట్ డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కారణంగా చూపుతూ భారత్‌పై అమెరికా సుంకాలు విధించింది. అయినప్పటికీ.. రష్యా నుంచి చమురు దిగుమతులు కొనసాగుతున్నాయి. జులైలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో 31.4 శాతం వాటాతో రష్యా అగ్రస్థానంలో నిలిచింది. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మాస్కో రూ.31,775 కోట్ల మేర చమురు అమ్మకాలు నమోదు నమోదు చేసింది. ఇరాక్ (17.2 శాతం), సౌదీ అరేబియా (16.1), యూఏఈ (11.8), అమెరికా (8.9)లు టాప్-5లో నిలిచాయి. ఉక్రెయిన్‌పై యుద్ధంలో నేపథ్యంలో రష్యాపై పాశ్చాత్య దేశాలు ఆంక్షలు విధించాయి. దీంతో చమురుపై మాస్కో రాయితీ ఇవ్వడంతో భారత్ సహా పలు దేశాలు ఆ దిశగా అడుగులు వేశాయి. అప్పటివరకు రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి ఒక శాతంగా ఉండగా.. ప్రస్తుతం అది 30 శాతం దాటింది. దీంతో భారత్ చర్యలను ట్రంప్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తూ.. శుద్ధి చేసిన ఇంధనాన్ని ఎగుమతి చేయడం ద్వారా భారత్ లాభాలు పొందుతోందంటూ ఆరోపణలు చేస్తున్నారు. రష్యా నుంచి అత్యధికంగా చమురు కొనుగోలు చేస్తున్న వాటిలో భారత ప్రభుత్వరంగ సంస్థలైన ఐవోసీ, బీపీసీఎల్ ఉండగా.. ఆ తర్వాత స్థానాల్లో రిలయన్స్, నయారా ఎనర్జీ ఉన్నాయి. 150 కోట్ల మంది చమురు అవసరాలకు తమకు చౌక ఇంధనం ముఖ్యమని భారత ప్రభుత్వం చెబుతూనే ఉంది. మరోవైపు.. రష్యా చమురు కొనుగోలుతో భారత్‌కు ఊహించినంత లాభాలు రావడం లేదని, ఏడాదికి కేవలం 2.5 బిలియన్ల డాలర్ల మేర ప్రయోజనం ఉండొచ్చని సీఎల్ఎస్ఏ బ్రోకేజ్ సంస్థ ఇటీవల అంచనా వేసింది.

## ఇప్పటికే అణుబాంబు పేల్చాం.. త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తాం



**న్యూ డిల్లీ :** ఓట్ల చోరీ కి సంబంధించి తాము ఇప్పటికే అణు బాంబు పేల్చామని, త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఆ తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారని చెప్పారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు.'రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. అందుకు మేం అనుమతించబోం. బీజేపీని అడ్డుకునేందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలతో సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేలుస్తాం' అని రాహుల్ గాంధీ అన్నారు. అయితే 'ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా ఇండియా కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యలో అడ్డుకున్నారు. దాంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్ని స్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపిం చారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందని జోస్యం చెప్పారు.బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగను న్నాయి. ఈ క్రమంలో రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కిలోమీటర్ల మేర కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలుకొని మహిళా సమస్యలు, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ రాహుల్‌గాంధీ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు.

## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు




**ఇంటర్నెట్‌డెస్క్:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంలో భారత్ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి తేల్చిచెప్పారు. ఆయన ది హిందూ పత్రికకు రాసిన వ్యాసంలో సోమవారం ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్ అన్ని అంతర్జాతీయ నిబంధనలను పూర్తిగా గౌరవించడం వల్లే చమరు బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరకుండా చూసిందని పేర్కొన్నారు. కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారని.. అసలు అవి వాస్తవానికి ఏమాత్రం దగ్గరగా లేవని చెప్పారు. రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకొనే చమురు రేట్లు జీ-7 దేశాలు విధించిన ప్రైస్ క్యాప్‌కు అనుకూలంగా ఉన్నాయని పురి గుర్తు చేశారు. ఈ వ్యూహాన్ని జీ-7 దేశాలు రష్యా ఆదాయాన్ని నియంత్రించడం కోసం అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పని చేస్తోంది. ప్రస్తుతం న్యూదిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది. అమెరికా ఆంక్షలకు ఏమాత్రం భయపడకుండా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వాణిజ్య సలహదారు ఇటీవల మాట్లాడుతూ "క్రెమ్లిన్‌కు భారత్ లాండ్రోమ్యాట్ వలే పనిచేస్తోంది. మీకు తెలుసా.. ఓ వర్గం లబ్ధి పొందేందుకు భారత ప్రజలను పణంగా పెడుతోంది. మనం దానిని అడ్డుకోవాలి. అది ఉక్రెయిన్ వాసులను చంపుతోంది. మనం (అమెరికన్లు) చెల్లింపుదారులుగా ఏం చేయాలో అది చేయాలి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేత అయిన మోదీ ఓ గొప్ప నాయకుడు. కానీ, పుతిన్, జిన్‌పింగ్‌తో ఎందుకు అంటకాగుతున్నారో నాకు అర్థం కావడంలేదు" అంటూ పరుష వ్యాఖ్యలు చేశారు. అంతకు ముందు అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా భారత్‌లోని సంపన్న కుటుంబాలు మాత్రమే రష్యా చమురుతో లబ్ధిపొందుతున్నాయని అపరిపక్వ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో హర్దీప్‌సింగ్ పురి స్పందన వెలువడటం గమనార్హం.

## అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం



**ఇంటర్నెట్ డెస్క్:** అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించంతో వందలమంది ప్రజలు ప్రాణాలు కోల్పోవడంపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలని.. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. భూకంపం ధాటికి నష్టపోయిన అఫ్గాన్‌కు అన్ని రకాల మనవతా సాయం అందించి.. ఆ దేశాన్ని ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. ఈ ఘోర విపత్తు కారణంగా 800 మందికి పైగా మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 2500 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ పేర్కొన్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉందని.. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం సహాయ కార్యక్రమాలు చేపట్టలేదన్నారు. ఈ సమయంలో అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !




**న్యూఢిల్లీ:** కొన్ని ఉత్పత్తులపై జీఎస్టీ తగ్గించే ఆలోచనల్లో కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. సుమారు 175 ఉత్పత్తులపై పది శాతం పన్ను తగ్గించే అవకాశం ఉన్నది. షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు. టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు. దీంతో హిందుస్తాన్ యునీలివర్, గోద్రేజ్ కంపెనీ ఉత్పత్తులపై సేల్స్ పెరగనున్నాయి. ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్జ్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అక్టోబర్‌లో దివాళీ షాపింగ్ సీజన్ సమయంలో ఈ కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. శాంసంగ్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్, సోనీ కంపెనీ ఉత్పత్తుల సేల్స్‌పై ప్రభావం పడనున్నది. పెట్రోల్ హైబ్రిడ్ కార్లపై పన్ను శాతాన్ని 28 నుంచి 18కి తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఇదొకరకంగా టొయోటా, మారుతీ సుజుకీ కంపెనీలకు శుభసూచకమే. తమ పెట్రోల్ కార్లు క్లీన్ అని , పన్ను తగ్గించాలని చాన్నాళ్లుగా ఆ కంపెనీలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. సెప్టెంబర్ 3,4 తేదీల్లో జరిగే జీఎస్టీ మండలి సమావేశాల్లో ఏయే ఉత్పత్తులపై పన్ను తగ్గే విషయం తెలవనున్నది. జీఎస్టీలో భారీగా సంస్కరణలు ఉండనున్నట్లు ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ పేర్కొన్న విషయం తెలిసిందే.

# భాజపా నాయకులు కింగ్ మేకర్ కావాలి

-మొదటిపేజీ తరువాయి

కోట్లు నిధులు ఇచ్చింది. జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి నిధులు ఇస్తోంది. మోదీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

**రాహుల్‌కి రాజకీయాల్లో ఉండడానికి అర్హత లేదు**

దేశానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసింది. రాహుల్ గాంధీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. ప్రధాని మోదీ తల్లిని రాహుల్ గాంధీ విమర్శించడం చూస్తే ఆయన రాజకీయానికి అర్హుడా అనిపిస్తుంది. మరోవైపు పిల్ల కాంగ్రెస్ వైకాపా గత ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని దోచేసింది"అని మాధవ్ విమర్శించారు.

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు**

మూల సిద్ధాంతం వదలకుండా నాయకత్వ పటిమతో, సమగ్ర విధానాలతో భాజపా ముందుకెళ్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. 1980లో కేవలం రెండు స్థానాల నుంచి ప్రారంభమై, అధికారానికి చేరువైన భాజపా ప్రస్థానంలో కార్యకర్తల భాగస్వామ్యం ప్రధానమని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు వస్తాయని ఇండియా టుడే మూడ్ ఆఫ్ సర్వే తేల్చిందని, ఇప్పటికీ మోదీ పట్ల 58శాతం ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నట్లు తేలిందని అన్నారు. "370 అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలు మోదీ తీసుకున్నారు. 500 ఏళ్లకుపైగా ఎదురుచూస్తున్న అయోధ్యలో రామ మందిర నిర్మాణం కూడా జరిగింది. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని మోదీ ప్రకటించి ఆ మేరకు కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఘనత భాజపా కార్యకర్తలకే దక్కుతుంది.మాధవ్ చేపట్టిన పర్యటన అభినందనీయం. ఆయనకు అందరూ అండగా ఉండి పార్టీని పటిష్ఠం చేయాలి"అని అన్నారు



# త్రిశూల వ్యూహంలో పవన్

**విజయవాడ :** జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు.ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు. అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను.



# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్‌లు

**విజయవాడ :** "ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం ని పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్‌సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది. ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్‌జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది.మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది.వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్‌సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్‌సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు.మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు



## తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి సెప్టెంబర్ 1, 2025 నాటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు విజనరీ నేత. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందడుగు వేశారు. 90ల్లో దూరదృష్టితో ఐటీకి పెద్ద పీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలోని కొండగుట్టలను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. రైతు బజార్ల ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్ ప్రారంభం, మీసేవా కేంద్రాలు ఏర్పాటు ఇలా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేశారు. ముందుచూపుతో దూరదృష్టితో అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. పాలనలో ఎదురైన ప్రతికూలతలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీని అభివృద్ధి దిశగా నడిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్ట్ సహా పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. అనంతరం 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్ళు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు పెద్ద మొత్తాల్లో నిధులు సాధించడం చంద్రబాబు గారి నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలనా వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన గౌరవ ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశంలో మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తోందని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు.

## ప్రజల కోసం 30 ఏళ్లుగా విశ్రాంతే తీసుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

రజకులు. వారు కోరిన విధంగా షెడ్లు నిర్మించాలని అధికారులకు సీఎం ఆదేశం. దోబీ ఘాట్లో ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలేమో తెలుసుకుని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచన. దివ్యాంగులు కాని వారికి.. వైసీపీ కార్యకర్తలకు గత ప్రభుత్వం పెన్షన్లు ఇచ్చింది. అర్హులకు పెన్షన్ ఇవ్వాలి... ప్రభుత్వ సంపద పేదలకే పంచి పెట్టాలి. చెడును చెడుగా.. మంచిని మంచిగా చెప్పడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. 30 ఏళ్లల్లో ఒక్కనాడైనా విరామం తీసుకున్నానా..? ఒక్క రోజైనా అలసిపోయినట్టు కన్పించానా..? 30 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఈ 30 ఏళ్ల కాలంలో సంపద సష్టించి.. సంక్షేమం చేయడమే నాకు కలిగిన తృప్తి. టీడీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకోండి.. అభివద్ధి వైంకుఠపాళి కాకూడదు. 2019లో ప్రభుత్వం మారింది.. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివద్ధి చేసేందుకు కలిసి పోటీ చేశాం. 2024 ఎన్నికల్లో కూటమి గెలిచింది... ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది.. భయం లేకుండా మాట్లాడగలుగుతున్నారు. ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు... ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ. వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్. అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్న చంద్రబాబు. సిద్ధం సిద్ధం అని నినాదాలు చేసిన వారికి సవాల్ విసురుతున్నాను. వైసీపీని సూటిగా అడుగుతున్నాను... అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా.. అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో... ఎవరిది అభివద్ధో... సంక్షేమం ఎవరు అందించగలరో చర్చకు నేను సిద్ధం. బాబాయ్ హత్యపై చర్చకు సిద్ధం. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. దళిత డ్రైవరును డోర్ డెలివరీ చేసిన ఘటనపై చర్చకు సిద్ధం. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై సిద్ధం. క్లైమోర్ మైన్లతో పేల్చినా.. నేను చలించలేదు... నేను మీలా డ్రామాలు ఆడడం లేదని సీఎం పేర్కొన్నారు.

## సెప్టెంబర్ ఆఖరిలోగా ఏపీపీఎస్సీ పరీక్షల ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

వారి శ్రమ వధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఓఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఓఎమ్ఆర్ షీట్లను పరిగణలోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో 1/3 నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాభట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్%-%1, గ్రూపు%-%2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు.

కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి

-మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హైలెవల్ కమిటీని ఏర్పాటు చేస్తాం, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ చేసింది ఏమీలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రాజెక్టు కడతామని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. రాజంపేటకు రెండు సార్లు వచ్చిపోయినా ప్రాజెక్టు పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్టు నిర్మాణంపై దిశా-నిర్దేశం లేకపోవడం శోచనీయం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి. కాంగ్రెస్ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం"అని షర్మిల అన్నారు. కడప పర్యటనకు వచ్చిన ఏపీసీసీ చీఫ్ షర్మిలను చూసేందుకు ఓ దివ్యాంగుడు కర్నూలు నుంచి వచ్చాడు. ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశాడు. ఆ ఫొటోను షర్మిల సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అభిమానానికి అంగవైకల్యం అడ్డు కాదని తమ్ముడు సంజీవ్‌ను చూస్తే అర్థమవుతోందన్నారు. వైఎస్సార్ మీద తమ్ముడికి ఉన్న ప్రేమ కనిపించిందని చెప్పారు. తమలాంటి దివ్యాంగుల జీవితాల్లో వికాసం రావాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, వైఎస్సార్ సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తమ్ముడు చెప్పిన మాటలు నూతన ఉత్తేజాన్ని కలిగించాయని పోస్టులో పేర్కొన్నారు.

## సంపాదకీయం

# సంప్రదాయానికి ప్రతీక కొబ్బరి

ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి దినోత్సవం నిర్వహిస్తారు. జీవన వృక్షం అని ప్రసిద్ధి చెందిన కొబ్బరి చెట్టు ప్రాధాన్యతను చాటడం, దాని ఆధారంగా జీవనోపాధి సాగిస్తున్న కోట్లాది మంది రైతుల కృషిని గుర్తించడం, పరిశ్రమల అభివృద్ధికి తోడ్పడడం ఈ దినోత్సవం వెనుక ప్రధాన ఉద్దేశ్యం. ఆసియా పసిఫిక్ కొబ్బరి సమాజం అనే అంతర్జాతీయ సంస్థ 1999లో స్థాపించ బడింది. దీనిని పురస్కరించుకుని 2009లో మొదటి.సారిగా ప్రపంచ కొబ్బరి దినోత్సవం జరుపు కున్నారు. అప్పటి నుంచి ప్రతి ఏడాది సెప్టెంబర్ 2న దీన్ని గుర్తుగా పాటిస్తున్నారు. ఈ సంస్థలో ఆసియా పసిఫిక్ ప్రాంతానికి చెందిన 18 దేశాలు సభ్యులుగా ఉన్నాయి. కొబ్బరి పంట ఉత్పత్తి, వినియోగం, అంతర్జాతీయ మార్కెట్ విస్తరణ, రైతుల ఆదాయాభివృద్ధి లక్ష్యాలతో ఈ వేదిక ఏర్పడింది. కొబ్బరి చెట్టును కల్పవృక్షం అని పిలవడానికి కారణం దాని ప్రతి భాగం ఉపయోగకరమై ఉండడమే. వేర్లు, కాండం, ఆకులు, పండు అన్నీ మానవ జీవితానికి ఉపయోగ పడతాయి. కొబ్బరి నీరు సహజమైన ఎలక్ట్రోలైట్‌లకు నిలయం. 100 మిల్లీ లీటర్ల కొబ్బరి నీటిలో సుమారు 19 క్యాలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 250 మిల్లీ గ్రాముల పొటాషియం, 25 మిల్లీ గ్రాముల సోడియం ఉంటాయి. క్రీడాకారులకు, శ్రమతో జీవించే వారికి ఇది సహజ శక్తినిస్తుంది. కొబ్బరి నూనెలో 90 శాతం మధ్యస్థ శృంఖల కొవ్వు ఆమ్లాలు (%వీజుం%) ఉంటాయి. వీటిలో లౌరిక్ ఆమ్లం శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. కొబ్బరి పాలు విటమిన్ సి, ఇ, బి కంప్లెక్స్, ఇనుము, మగ్నీషియం, ఫాస్ఫరస్ వంటి ఖనిజాలతో నిండిపోయి ఉంటాయి. కొబ్బరి తురుము మిఠాయిలు, వంటకాల్లో రుచిని పెంచడమే కాకుండా అధిక ఫైబర్‌తో జీర్ణక్రియకు తోడ్పడుతుంది. కొబ్బరి చెట్టు ఆకులను గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పుల కోసం, చాపలు, ముట్టెలు తయారీకి ఉపయోగిస్తారు. పీచు నుండి తాడులు, గోనె సంచులు, పరుపులు, బ్రష్‌లు తయారవుతాయి. తాటి కాండంతో గృహోపకరణాలు, ఫర్నిచర్ తయారు చేస్తారు. చిప్పలను బయోమాస్ ఇంధనంగా వినియోగిస్తారు. కొబ్బరి చెట్టు వాణిజ్య, పారిశ్రామిక, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా అమూల్యమైన వనరుగా నిలుస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా సంవత్సరానికి సుమారు 6.3 కోట్ల మెట్రిక్ టన్నుల కొబ్బరి ఉత్పత్తి అవుతుంది. ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, భారతదేశం మూడు ప్రధాన ఉత్పత్తి దారులు. వీటి లోనే ప్రపంచ ఉత్పత్తిలో 70 శాతం వస్తుంది. భారత దేశం రెండవ అతిపెద్ద ఉత్పత్తిదారు. 2023 గణాంకాల ప్రకారం దేశంలో 21 లక్షల హెక్టార్లకు పైగా కొబ్బరి సాగు విస్తరించి ఉంది. సంవత్సరానికి సుమారు 1.9 కోట్ల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోంది. కేరళ ఒక్కదాని లోనే దేశీయ ఉత్పత్తిలో 40 శాతం వస్తుంది. తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, గోవా కూడా ప్రధాన ఉత్పత్తి రాష్ట్రాలు. దేశ వ్యాప్తంగా సుమారు 20 కోట్ల ప్రజలు ప్రత్యక్ష, పరోక్షంగా కొబ్బరి ఆధారిత జీవనోపాధిపై ఆధారపడి ఉన్నారు. కొబ్బరి ఉత్పత్తుల ద్వారా భారత దేశం ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదిస్తోంది. కోయిర్ ఉత్పత్తులు, కొబ్బరి నూనె, ఎండు కొబ్బరి, కొబ్బరి నీటితో తయారైన పానీయాలు, హ్యాండ్‌క్రాఫ్ట్స్ ఎగుమతుల్లో ప్రధాన భాగం. కేవలం కోయిర్ ఉత్పత్తుల ద్వారానే 2022%-%23 ఆర్థిక సంవత్సరంలో సుమారు 4,340 కోట్ల రూపాయల ఎగుమతులు జరిగాయి. ఈ పరిశ్రమలో లక్షలాది మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు. అయితే కొబ్బరి పరిశ్రమకు సవాళ్లు తక్కువ కావు. దేశ వ్యాప్తంగా పంటలో 30 శాతం చెట్లు వయసు పైబడినవే. దిగుబడి తగ్గిపోవడం సహజం. కొత్తగా నాటే మొక్కలకు ప్రోత్సాహక పథకాలు అవసరం. కొబ్బరి చెట్లకు రూట్ విల్ట్, బ్లాక్ హెడ్, కీటకాల దాడి వంటి వ్యాధులు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తాయి. మార్కెటింగ్ సౌకర్యాల లేమి, శ్రామికుల కొరత రైతుల సమస్యలలో ముఖ్యమైనవి. ఒక చెట్టుపైకి ఎక్కి కాయలు కోయగల నైపుణ్యం కలిగిన శ్రామికులు రోజురోజుకూ తగ్గిపోతున్నారు. దీంతో రైతులు అధిక ఖర్చులు పెట్టాల్సి వస్తోంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం ఈ సమస్యలను గుర్తించడానికి, వాటి పరిష్కార మార్గాలను చర్చించడానికి ఒక మంచి వేదిక. ప్రతి సంవత్సరం ప్రత్యేకమైన థీమ్ ప్రకటించి రైతుల ఆదాయాభివృద్ధి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు పద్ధతులు, సాంకేతికత వినియోగం, మార్కెట్ విస్తరణ వంటి అంశాలపై దృష్టి సారిస్తారు. కొబ్బరి పరిశ్రమ భవిష్యత్తు స్థిరంగా ఉండాలంటే పంట సంరక్షణ, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు రైతులకు ఆర్థిక రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. ప్రపంచ కొబ్బరి దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు. ఇది జీవనానికి, ఆర్థికాభివృద్ధికి, ఆరోగ్యానికి, పర్యావరణ పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుంది. కోట్లాది మంది రైతుల కష్టానికి గౌరవం ఇవ్వడం, ఈ వనరును భావి తరాలకు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రకృతి మనకు ప్రసాదించిన ఈ కల్ప వృక్షాన్ని కాపాడు కోవడం ద్వారానే గ్రామీణాభివృద్ధి, స్థిరమైన జీవన విధానం సాధ్యమవుతుంది.

# జలియన్ వాలాబాగ్‌ను తలపించిన పరకాల మారణ హోమం



దేశమంతా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు జరుపుకుంటూ ఉంటే, తెలంగాణ రాష్ట్రం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతోన్న సమయమది. బానిస బతుకులతో తెలంగాణ ప్రజల రక్తం ఉడికిపోయిన కాలమది. తెలంగాణ సాయుధ పోరాటంగా మొదలైన పోరు బాట, చాకలి ఐలమ్మతో మొదలైన తిరుగుబాటు, పేద రైతులు భూమి కోసం, భుక్తి కోసం జరిగిన పోరులో ఎందరో బలైన సందర్భమది. స్వాతంత్ర్యం వచ్చాక హైదరాబాద్ సంస్థానం భారత దేశంలో విలీనం చేసే క్రమంలో ఎన్నో ఘటనలు జరిగిన నేపథ్యమది. 76 ఏళ్ళ క్రితం నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, దేశ సాధికారికతను, సార్వభౌమాధికారికతను ప్రకటించే చర్యగా జాతీయ పతాకాన్ని ఎగుర వేసే క్రమంలో రజాకార్ల కాల్పులకు పోరాట యోధులు బలైన దుర్ఘటన అది. 1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చాక, నిజాం రాజ్యంలోనూ జాతీయ పతాకం ఎగురవేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. వాటిని అణగ దొక్కేందుకు రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఈ క్రమంలో తెలంగాణ వ్యాప్తంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు. వాళ్ల వీరోచిత పోరాటానికి నిలువెత్తు నిదర్శనం వరంగల్ జిల్లా పరకాలలో రజాకార్లు జరిపిన మారణ హోమం. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించేలా, పరకాలలో జరిగిన మారణ హోమం, పోరుగడ్డ మీద పరకాల వీరులు చిందించిన నెత్తుటి జ్ఞాపకం. భారత దేశానికి 1947 ఆగస్టు 15 న స్వాతంత్ర్యం వచ్చింది.. కానీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం, రజాకార్ల పాలనలోనే ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రాంతంలో తిరుగుబాటు మొదలైంది. 1945-46 ... తెలంగాణ ప్రాంతంలో సాయుధ రైతాంగ పోరాటం జరుగుతున్న కాలం అది. వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, భూమి కోసం దొరలపైన కమ్యూ నిస్టులు, కాంగ్రెస్ నేతల అధ్వర్యంలో పోరు తీవ్ర స్థాయిలో జరుగుతోంది. నిజాం తన అధికారం చేజారుతోందని భావించి, ప్రైవేటు సైన్యమైన రజాకార్లను ఖాసిం రిజ్వీ నాయకత్వంలో నియమించారు. రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా తెలంగాణ గ్రామాల్లోని ప్రజలు సాయుధ పోరు బాట పట్టారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుంచి భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చింది. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 2న పరకాలలో జాతీయ పతాకం ఎగుర వేయలని నిర్ణయించారు. పోలీసులు వరంగల్ జిల్లాలో అన్ని సమావేశాలను నిషేధించారు. సెప్టెంబర్ 2న జాతీయ పతాకం ఎగుర వేసేందుకు సమీప గ్రామాల నుండి 1,500 మందికి పైగా ప్రజలు వచ్చారు. వందల సంఖ్యలో జనాలు పరకాల లోని చాపల బండ చేరుకున్నారు. ఆ సమయంలో అక్కడకు వచ్చిన రజాకార్లు కత్తులు, బరిసెలు, తల్వార్లతో ఉద్యమకారులను వెంబడించి విచక్షణా రహితంగా నరికివేశారు. రజాకార్ల కాల్పుల్లో అక్కడికక్కడే 15 మంది మృతి చెందారు. 22మంది అసువులు బాసారు. వేలాదిమంది క్షత గాత్రులయ్యారు. రాత్రికి రాత్రి రజాకార్లు ఇళ్లలోకి చొరబడ్డారు. ఆడవారిపై అత్యాచారాలు చేశారు. అంతే కాదు పరకాలకు దగ్గరలోనే ఉన్న రంగాపూరు గ్రామంలో జెండా ఎగురవేసే ప్రయత్నం చేసిన ముగ్గురిని చెట్టుకు కట్టేసి కాల్చేశారు. బెహరాన్ పల్లిలో కూడా రజకార్లు మారణకాండ సృష్టించారు. ఉద్యమ కారులు ఆకుతోట మల్లయ్య, వడ్డెపల్లి వీరయ్య, రాజా మహ్మద్‌లను రంగాపురంలో చెట్టుకు కట్టి ఊచకోత కోసి కాల్చి చంపేశారు. నాటి రజాకార్ల దురాఘాతానికి వందలాదిమంది చనిపోయారని ప్రచారంలో ఉన్నా.. 96 మంది చనిపోయినట్టు అప్పటి ప్రభుత్వం ప్రకటించింది. 1947, సెప్టెంబర్ 2న జరిగిన ఈ దురాగతం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నిజాం నిరంకుశపాలన కూల్చి వేయడానికి నాంది పలికింది. 1948 సెప్టెంబరు 13న ప్రారంభమైన ఆపరేషన్ పోలో, సెప్టెంబర్ 17న నిజాం సైన్యం లొంగిపోవడంతో ముగిసింది. హైదరాబాద్ సంస్థానాన్ని భారత ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు పరకాల ఘటనను దక్షిణాది జలియన్ వాలాబాగ్‌గా వర్ణించారు. మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న సమయంలో ఆయన తల్లి చెన్నమనేని చంద్రమ్మ జ్ఞాపకార్థంగా పరకాలలో 1998లో పరకాలలో అమరధామం పేరిట ఓ నిర్మాణం చేపట్టారు. జలియన్ వాలాబాగ్ ఘటనను తలపించే పరకాల నెత్తుటి జ్ఞాపకమే అమరధామం. దాన్ని బీజేపీ సీనియర్ నేత లాల్ కృష్ణ అద్వానీ ఆవిష్కరించారు. ఏటా అమరధామం వద్ద స్థానిక ప్రజలు అమరవీరులకు నివాళులు అర్పిస్తారు.

# జన హృదయ నేత వై.యస్



యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి (జూలై 8, 1949 - సెప్టెంబర్ 2, 2009) ఆంధ్ర ప్రదేశ్ 16వ ముఖ్యమంత్రిగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా, ప్రత్యేక గుర్తింపు పొందిన జన హృదయ నేత. తల పండిన నేతలను తల దన్నిన వ్యూహ రచనా దురంధరుడు ఆయన. మునిగి పోతున్న కాంగ్రెస్ నావను ఒంటి చేత్తో దరికి చేర్చిన రథ సారథి ఆయన. రాజకీయాలకు సరి కొత్త అర్థం చెప్పిన చాణక్యుడు వై.యస్...రాజశేఖర్ రెడ్డి 1949 జూలై 8న జమ్మల మడుగు లోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ మిషన్ ఆసుపత్రిలో జన్మించా డు. ఆయన తల్లిదండ్రులు జయమ్మ, రాజారెడ్డి. ఆయన తండ్రి బళ్ళారిలో కాంట్రాక్టరుగా పనిచేస్తుండటం వల్ల ఆయన పాఠశాల చదువంతా బళ్ళారి లోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సాగింది. ఆ తర్వాత విజయవాడ లయోలా కళాశాలలో చేరారు. 1972లో గుల్బర్గా విశ్వ విద్యాలయం నుంచి వైద్య విద్యలో పట్టా పుచ్చు కున్నారు. గుల్బర్గాలోని మహాదేవప్ప రాంపూరే వైద్య కళాశాలలో వైద్యవృత్తిని అభ్యసిస్తుండగానే కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షు డిగా వ్యవహరించారు. శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాల (యెస్.వి.ఆర్.ఆర్), తిరుపతి నుంచి హౌస్ సర్జన్ పట్టా పొందారు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల వైపు ఆకర్షితుడైన రాజశేఖరరెడ్డి యెస్.వి.ఆర్.ఆర్ కళాశాలలో పని చేస్తుండగానే అక్కడ హౌస్‌సర్జన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తరువాత కొద్ది రోజుల పాటు జమ్మల మడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ ఆసుపత్రిలో వైద్య అధికారిగా పనిచేశారు. ఆ తరువాత 1973లో పులివెందులలో తండ్రి వై.ఎస్.రాజారెడ్డి పేరుతో కట్టించిన 70 పడకల ఆసుపత్రిలో వైద్యుడిగా పని చేశారు. ఆ ఆసుపత్రి ఇప్పటికీ పనిచేస్తూనే ఉంది. వాళ్ళ కుటుంబం పులివెందులలో ఒక పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాలను కూడా నెల కొల్పారు. తరువాత వాటిని లయోలా సంస్థలకు అప్పగించారు. పులివెందుల దగ్గరిలో ఉన్న సింహాద్రి పురంలో ఉన్న కళాశాలను మాత్రం ఇప్పటికీ వీరి కుటుంబమే నిర్వహిస్తోంది. కళాశాల దశ నుంచే రాజకీ యాలపై ఆసక్తి చూపిన రాజశేఖరరెడ్డి 1980-83 కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవిని నిర్వహించారు. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి 4 సార్లు ఎన్నికయ్యారు. పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గం నుంచి 6 సార్లు విజయం సాధించారు. రాష్ట్ర శాసన సభ ప్రతిపక్ష నేతగా, రెండు సార్లు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పని చేశారు. 1980 నుంచి 1983 దాకా గ్రామీణాభివృద్ధి, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలకమైన మంత్రి పదవులను నిర్వహించారు. తెలుగు దేశం నేత నారా చంద్రబాబు నాయుడు మొదటగా కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇరువురూ మంచి మిత్రులు. 1985 నుంచి 1998 వరకు పార్టీలో వై.ఎస్. నిత్య అసమ్మతి వాదిగా పేరు పడ్డారు. కాంగ్రెస్ ముఖ్య మంత్రులు అందరితో ఆయన పోరాటం చేయాల్సి వచ్చింది. 1989-94 మధ్య కాలంలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించినా సాధ్య పడలేదు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి నేతలతో ఆయన రాజకీయ యుద్ధమే చేశారు. వారికి వ్యతిరేకంగా క్యాంపులు నడిపారు. మర్రి చెన్నారెడ్డిని, నేదురుమిల్లి జనార్ధన్‌రెడ్డిని పదవినుండి తొలగించడానికి ప్రధాన కారణమైన హైదరా బాదు నగరంలో జరిగిన అల్లర్లలో రాజశేఖర్ రెడ్డి వర్గపు పాత్ర ఉందన్న ఆరోపణలు వచ్చాయి. అదే తాను ముఖ్య మంత్రి అయ్యేనాటికి అలాంటి శిబిరాలు లేని పరిస్థితిని సృష్టించు కోగలిగారు. రాజకీయాల్లో ముక్కు సూటి తనానికి, నిర్మొహమాట ధోరణికి రాజశేఖరరెడ్డి నిలువెత్తు నిదర్శనం. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి రెండు సార్లు పనిచేశారు. తొలిసారి 1983 నుంచి 1985 వరకు, రెండో పర్యాయం 1998 నుంచి 2000 వరకు ఆ పదవిలో ఉన్నారు. 1999 నుంచి 2004 వరకు 11 వ శాసన సభలో ప్రతిపక్ష నేతగానూ వ్యవహ రించారు. 2003 వేసవి కాలంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో పాద యాత్ర చేపట్టి 1,467 కిలోమీటర్లు పర్యటించారు. పాదయాత్ర వలన వ్యక్తిగతంగా వైఎస్.కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహద పడింది. 2004 మేలో జరిగిన 12వ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధించడంతో అది వరకే పార్టీలో పేరు సంపాదిం చిన వై.ఎస్. ఆర్. ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించారు. పాద యాత్ర వలన జనాదరణ పొందడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయటం, జలయజ్ఞం లకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైలు పైనే చేశారు. 2009 ఏప్రిల్లో జరిగిన 13వ శాసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. 2009 ఏప్రిల్‌లో జరిగిన శాసనసభ, లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముందుండి నడిపించడమే కాకుండా శాసన సభలో 156 స్థానాలతో పూర్తి మెజారిటీని సంపాదించి పెట్టారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికలలో 33 స్థానాలలో విజయం సాధించడానికి కృషి చేశారు. వై.యస్.రాజశేఖర రెడ్డి చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా (సి.ఎస్.ఐ) అనే చర్చికి చెందిన ప్రొటెస్టెంటు క్రైస్తవుడు. ఆయన తొలిసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత 2004లోనూ, మరలా 2009లోనూ కుటుంబ సమేతంగా బెత్లహేము యాత్రకు వెళ్ళి వచ్చారు. క్రైస్తవులైనా పారంపరికంగా వచ్చిన హిందూ సంప్రదాయాలని వీడలేదు. రాజశేఖరరె డ్డి తిరుమలను అనేకమార్లు సందర్శించి వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకొని పూజలు చేశారు. సెప్టెంబర్ 2, 2009 న చిత్తూరు జిల్లా పర్యటనకు అననుకూల వాతావరణంలో బయలు దేరగా ఉదయం గం.9.35 నిమిషాలకు హెలి కాప్టరుతో సంబంధాలు తెగిపోయాయి. ముఖ్యమంత్రి ఆచూకీ కోసం గాలించగా 25 గంటల తరువాత ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఆనవాళ్ళు లభించాయి. వై.ఎస్.తో సహా మొత్తం ఐదుగురు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. తమ అభిమాన నాయకుని మరణాన్ని జీర్ణించు కోలేక రాష్ట్ర మంతా దాదాపు 67 మంది మరణించారు. వీరిలో చాలా మంది గుండె ఆగి మరణించగా కొద్ది మంది ఆత్మహత్య చేసుకున్నారు. రాజ శేఖర్ రెడ్డి ఎన్నో పదవులు అనుభవించారు. 1975లో యవజన కాంగ్రెస్ కార్యదర్శిగాబీ 1980లో తొలి సారిగా రాష్ట్ర మంత్రి వర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగాబీ 1982లో రాష్ట్ర మంత్రివర్గంలో ఎక్సైజ్ శాఖా మంత్రిగాబీ 1982లో రాష్ట్ర మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా 1983లో పిసిసి అధ్యక్షుడిగా నియమించ బడ్డాడు (1985 వరకు). 1998లో రెండోసారి పిసిసి అధ్యక్షుడిగా నియామకం (2000 వరకు)బీ 1999లో శాసనసభ ప్రతిపక్ష నేతగాబీ 2004లో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. 2009లో రెండో పర్యాయం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. ఇక 1978లో పులివెందుల నుంచి తొలిసారి శాసన సభ్యుడిగాబీ 1983లో పులివెందుల నుంచి రెండోసారిబీ 1985లో వరుసగా మూడవ సారి శాసనసభ్యుడిగా హాట్రిక్ విజయం సాధించారు. 1989లో కడప నియోజకవర్గం నుంచి తొలిసారి లోకసభ సభ్యుడిగాబీ 1991లో కడప నియోజకవర్గం నుంచి రెండో సారిబీ 1996లో వరుసగా మూడవసారి గెలుపొంది హాట్రిక్ సాధించారు. అలాగే 1998లో కడప నుంచి వరుసగా నాలుగవసారి ఎంపీగాబీ 1999లో పులివెందుల నుంచి నాలుగవ సారి ఎమ్మెల్యేగాబీ 2004లో పులివెందుల నుంచి ఐదవసారి శాసనసభ్యుడిగా విజయం సాధించారు. 2009లో పులివెందుల నుంచి రెండోసారి హాట్రిక్ విజయం, శాసన సభ్యుడిగా ఆరవసారి గెలుపొందారు.

# రమణయ్యపేటలో బాల వినాయకుడి ఆలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమం






**కాకినాడ జిల్లా కిర్లంపూడి ప్రజా జ్యోతి రిపోర్టర్ స్వామి** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం రమణయ్యపేటలో గణపతి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా దొడ్డి ముసలయ్య ఇంటి సమీపంలో వెలిసిన బాల వినాయకుని ఆలయం వద్ద బాల వినాయక కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కమిటీ సభ్యులు అన్న ప్రసాదం స్వీకరించడానికి వచ్చిన భక్తులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన ఏర్పాట్లు చేయగా గ్రామంలో ఉన్న వివిధ పార్టీల ముఖ్య నాయకులు,మండల అధికారులు,పోలీస్ స్టేషన్ సిబ్బంది విచ్చేసి బాల వినాయకుణ్ణి దర్శించుకొని స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాల వినాయకుని కృపా కటాక్షాలతో వరుసగా ఎనిమిదో సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమం దిగ్విజయంగా పూర్తి చేశామని తెలిపారు.తమ వీధిలో బాల వినాయకుణ్ణి నెలకొల్పిన దగ్గర నుండి అందరూ సుభిక్షంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా ఉన్నామని తెలియచేసారు.ఈ మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అందరికి కమిటీ తరపున కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నామన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పలు రకాల ఐటమ్స్ పెట్టుకున్న దొడ్డి శివాజీ,దొడ్డి సత్తిబాబు, తుమ్మల సుబ్బు, ఆళ్ళ వెంకన్నబాబు,ఆడారి లోవబాబు, కర్రి లోవబాబు,దొడ్డి శ్రీను,పసుపులేటి సత్తిబాబు, చిట్టీనీడి ఏసుబాబు,దాడి రమణ బాబు,కోడెల విష్ణు మహేశ్వరరావు, సింగులూరి రాజు, సింగులూరి చిన్నిలతో పాటు సహాయ సహకారాలు అందించిన గ్రామ ప్రజలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.కోరిన కోర్కెలు తీర్చే తమ బాల వినాయక స్వామి వారిని శనివారం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో కన్నుల పండుగగా నిమజ్జనం చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కమిటీ సభ్యులు తెలియచేసారు.

# బాల్యం రక్షణ అందరి బాధ్యత





-కడప అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ

**సిద్దవటం సెప్టెంబర్ 1** బాలల రక్షణ మనందరి బాధ్యత అని కడప అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీ అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటం లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం మిషన్ వాత్సల్యపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్ అధికారిణి సునిత మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మిషన్ వాత్సల్య పథకాన్ని అమలు చేసిందని చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.బాల కార్మికులు,బాల్య వివాహాలు, మైనర్లకు లైంగిక వేధింపులకు, పిల్లలకు ఇతర రకాల వేధింపులకు గురి చేస్తే 1098 నంబరుకు ఫోను చేసి ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు.తప్పిపోయిన పిల్లల బస్టాండు రైల్వేస్టేషన్లో దిక్కు లేకుండా తిరుగుతున్న అనాథ పిల్లల రక్షణ సంరక్షణ కోసం 1098 నెంబరుకు ఫోన్ చేయాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ఎసిడిపిఓ శోభారాణి, పాఠశాల ఉపాధ్యాయురాలు సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి దేవి, శ్రీవిద్య,ఏఎన్ఎం అంజనమ్మ,ఎమ్.ఎస్.కే శోభాలత,ఆశా కార్యకర్త ఓబులమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు రామలక్ష్మి,షమీనా, సావిత్రి ఉమా తదితరులు పాల్గొన్నారు.

# విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు

- అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి పాలన
- చంద్రబాబు రాజకీయ అనుభవం నేడు రాష్ట్రాభివృద్ధికి అవసరం
- సుపరిపాలన సాగిస్తూనే ,వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించిన కూటమి
- గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దే దిశగా చంద్రబాబు కృషి
- ప్రభుత్వ సంక్షేమ పథకాలతో సంతోషంలో రాష్ట్ర ప్రజలు
- విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నారని విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి,ధవళ పేట మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు అన్నారు. చంద్రబాబు తొలిసారి సీఎం పగ్గాలు చేపట్టి సోమవారానికి 30 ఏళ్ళు అయినా సందర్భంగా జి సిగడాం మండలం దవళ పేట గ్రామంలో ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు పాలన గాడి తప్పిన ఆంధ్ర రాష్ట్రానికి అత్యంత అవసరమన్నారు.సంక్షేమానికి ,అభివృద్ధికి సమ ప్రాధాన్యత ఇస్తూ జవాబుదారీతనంతో కూడిన పారదర్శక పాలనను ప్రజలకు అందిస్తున్నారన్నారు.ఒకవైపు సుపరిపాలన సాగిస్తూనే ,మరోవైపు వ్యవస్థల ప్రక్షాళనకు నడుం బిగించిన నాయకుడు చంద్రబాబు అని కొనియాడారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన ఫించన్లు అధికారంలోకి వచ్చిన వెంటనే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఫించన్లు పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుందన్నారు. గత ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయి రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని అటువంటి రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. కూటమి అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే సామాజిక ఫించన్లు పెంపు , డీఎస్సీ పై తొలి సంతకం ,ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు ,ఇసుక విధానంలో మార్పు ,అన్న క్యాంటీన్లు , రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో రోడ్ల నిర్మాణాలు ,ఉచిత గ్యాస్ , తల్లికి వందనం , మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , అన్నదాత సుఖీభవ,పీ ఫోర్ వంటి పథకాలను అమలు చేస్తూ ప్రజల మన్ననలను పొందుతుందన్నారు. రాష్ట్రానికి రాజధానికి అత్యంత అవసరం అని అమరావతి పనులను శరవేగంగా చేయిస్తున్న ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు చూసి ఓర్వలేక వైసిపి నేతలు తప్పుడు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి నాయకులు ఎన్ని విమర్శలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని స్పష్టం చేశారు.

# ఆల్ ఇండియా తల్ సైనిక్ క్యాంప్ కి ఎస్.కే.పి ఎన్.సి.సి. విద్యార్థి

**గుంతకల్లు సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):**జాతీయస్థాయిలో ఢిల్లీలో జరిగే తల్ సైనిక్ క్యాంపు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల( స్వయం ప్రతిపత్తి) ఎన్సిసి విద్యార్థి అర్హత సాధించాడు. తలసైనిక్ క్యాంప్ కి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాల నుంచి 8 మంది విద్యార్థులను సెలెక్ట్ చేయగా అందులో ఒకరు హెచ్. మల్లికార్జున ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి.ఈ క్యాంపు కి అర్హత సాధించాలంటే ఎంతో కష్టపడాలి మొదటి యూనిట్ స్థాయిలో, బెటాలియన్ స్థాయిలో, ఇంటర్ గ్రూప్ స్థాయిలో మరియు ఏపి అండ్ తెలంగాణ డైరెక్టరేట్ లెవెల్ లో అర్హత సాధించాలి. ఈ క్యాంపుకు అర్హత సాధించిన వారికి మిలటరీ మరియు పారా మిలిటరీలోనూ, ఉన్నత చదువులు చదువుకోవడానికి రాసే పరీక్ష లలో అదనపు మార్కులు కేటాయించబడ తాయి.హెచ్ మల్లికార్జున ఎంతో కష్టపడి తల్ సైనిక్ క్యాంపు కి అర్హత సాధించా డని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎ. లక్ష్మయ్య క్యాడెట్ ను అభినందించారు. మన కళాశాల నుంచి ఎన్.సి.సి. నిర్వహించే ప్రత్యేక క్యాంపులలోనూ, ఆర్డీసి క్యాంపులలోనూ అర్హత సాధించడం జరిగింది. కానీ త ల్ సైనిక్ క్యాంపు కు ఇంతవరకు ఎవరు వెళ్లలేదు. ఈ ప్రతిష్టాత్మకమైన క్యాంపుకు మన కళాశాల నుండి అర్హత సాధించిన హెచ్. మల్లికార్జున ను కళాశాల ప్రిన్సిపాల్,ఎన్సిసి అధికారి లెఫ్ట్ నెంట్ సి.బాల కృష్ణ హిస్టరీ అధ్యాపకులు డాక్టర్. కె. గోపినాయక్ ఇతర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు అభినందించారు.



## ఘనంగా వినాయకుని పూజలు ఊరేగింపు కార్యక్రమం



**సిద్ధవటం సెప్టెంబర్ 1** మండలంలోని ఒంటిమిట్ట విద్యానగర్ కాలనీలో సోమవారంసాయంత్ర వినాయక వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్న చివరి రోజు అన్నమయ్య జిల్లా కళాకారుల అధ్యక్షుడు సాంబశివ ఆధ్వర్యంలో చెక్కభజన కార్యక్రమాలు నిర్వహించారు గణనాధుకి ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు సంప్రదాయంగా గజ మాలలు వేసి ఊరేగింపుగా నిమజ్జనానికి వెళ్లారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన పుత్తా రామచంద్రయ్య



**సిద్ధవటం సెప్టెంబర్ 1** మండలంలోని భాకరాపేట లో సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకుంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేస్తుందని తెలియజేశా రు ఈ కార్యక్రమంలో మాధవరం టిడిపి యూనిట్ ఇంచార్జి గుండ్ల నాగేంద్ర,నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, బంగారుపేట బూత్ కన్వీనర్ మేరువ దామోదర్,మాధవరం బూత్ కన్వీనర్ సాదు వెంకటేష్,సిద్దవటం టిడిపి యూనిట్ ఇంచార్జి పుత్తా శివానంద,తదితరులు పాల్గొన్నారు

## మొట్ట మొదటిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 30 వసంతాలు సందర్భంగా కేక్ కట్ చేసిన...

ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 1** పోలవరం మండలం చేగొండపల్లి గ్రామంలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి క్యాంప్ ఆఫీసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టి 30 సంవత్సరాలు అయిన సందర్భంగా క్యాంప్ ఆఫీస్ లో అభిమానులు నాయకులు, కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ తెలుగు నేల గర్వించే నాయకుడు.. తెలుగు రాష్ట్రాల ప్రగతి కారకుడు.. దేశం స్మరించే దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.తొలి సారి ముఖ్యమంత్రిగా మన నాయకుడు పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు నాయకులు కార్యకర్తలు అభిమానులు, తెలుగు యువత కార్యకర్తలు శు భాకాంక్షలు తెలియజేశారు.


## చేగొండపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు అందజేసిన..

. ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 1** పోలవరం మండలంలోని చేగొండపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పేదల సేవల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని చేగొండపల్లి గ్రామంలో వృద్ధులకు వితంతువులకు పెన్షన్ అందజేసిన రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది పెన్షనర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 57 మంది ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 57 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, అత్తారింటి వేధింపులు తదితర ఫిర్యాదులను విన్నవించుకున్నారు. ఎస్పీ అర్జీలను స్వయంగా పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే సూచనలు జారీ చేశారు. చట్టపరంగా విచారించి, నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్ఐ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిజెపి నాయకులు



**గుంతకల్లు సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** బీహార్ రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ గారు మరియు కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఓటర్ వికాస్ యాత్రకు ప్రారంభించారు. యాత్ర జరుగుతున్న సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని మరియు వారి మాతృమూర్తి స్వర్గీయ హీరాబిన్ మోడీని దూషిస్తూ అనుచిత అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు.ఆ వాక్యా లను నిరసిస్తూ నేడు బిజెపి రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఆదేశాల ప్రకారం గుంతకల్లు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ యొక్క దిష్టిబొమ్మను దగ్నం చేస్తూ నిరసన తెలియ జేయడం జరిగినది .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశంలో అన్నీ వర్గాల రంగాల లో సంక్షేమం పరంగా పారిశ్రామికంగా ఆర్థికంగా అభివృద్ధి పరంగా ముఖ్యంగా మహిళలు యువత పట్ల సంక్షేమ అభివృద్ధి జరుగుతుంటే ప్రపంచ దేశాలు సైతం భారతదేశాన్ని అభివృద్ధిని హర్షిస్తూ కీర్తిస్తూ ఉన్నారు. దానికి భిన్నంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీరు భిన్నంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ అధినేత పార్లమెంట్ లోనే కాకుండా దేశంలో ఏ ర్యాలీలో ఉన్న ఏ సభలో అయినా విదేశాల్లో సైతం మన దేశాన్ని కించ పరుస్తూ మన జాతీయ వాదాన్ని మన యొక్క సామ ర్థ్య యొక్క శక్తిని తక్కువ చేసి మాట్లాడమే కాకుండా స్వయా నా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాతృమూర్తి హీరా బెన్ మోడీ పట్ల అనుషిత వాక్యాలు చేయడము సరైనది కాదని దేశం పట్ల మహిళల పట్ల రాజ్యాంగం పట్ల గౌరవం కలిగి ఉండాల్సిన ఒక ప్రధాన పార్టీ ప్రతిపక్ష అధినేత రాహుల్ గాంధీ ఈ రకంగా ప్రవర్తించడం మాట్లాడడం చాలా సిగ్గుచేటని రాహుల్ గాంధీ పై వెంటనే తన చర్యలు తీసుకోవాలని తెలియ జేశారు.గుంటకల్లు పట్టణ శాఖ అధ్యక్షులు వాసం రవి బాబు యొక్క ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీ రాములు సర్కిల్ నందు రాహుల్ గాంధీ యొక్క దిష్టిబొమ్మం దగ్నం చేస్తూ నిరసన తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వాసం రవిబాబు జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొలిమి రామాంజనేయులు సీనియర్ నాయకులు పసుపుల హరిహరనాథ, కొలిమి శేఖన్న,దర్గా రంగన్న, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి విశ్వనాథ్, పురంధ ర్, జిల్లా మాజీ అధికార ప్రతినిధి రాఘవేంద్ర ప్రసాద్, దళిత మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు ఎం రామాంజనే యులు,పట్టణ ఉపాధ్యక్షులు శివశంకర్,నారాయణ రెడ్డి, సిరాజ్ దిన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై కూటమిప్రభుత్వం చిరుకన్ను

- అందని రైతు భరోసా
- దారుణమైన ఎరువుల కొరతతో రైతుల ఇక్కట్లు
- ప్రశ్నిస్తున్న వారిని అడ్డుకుంటున్న కూటమి నేతలు
- రైతులకు సకాలంలో ఎరువులను అందించాలి
- వైసీపీ ఇంచార్జి సనపల రాజు బ్రదర్స్



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వంలో రైతులను కడుపులో పెట్టుకొని చూసుకుంటే నేటి కూటమి ప్రభుత్వం మాత్రం వారిపై చిరుకన్ను వేసిందని వైసీపీ ఇంచార్జి సనపల రాజు బ్రదర్స్ ఆరోపించారు. రైతులకు సకాలంలో రైతు భరోసా వెయ్యకపోగా దారుణమైన ఎరువు కొరతతో హింసిస్తుందన్నారు. రైతు సోదరులకు మద్దతుగా మహాధర్నా చేపట్టిన మాజీ స్పీకర్,వైసిపి రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాంను , వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు తమ్మినేని చిరంజీవి నాగ్ లను పోలీసులతో అడ్డుకొని కూటమి ప్రభుత్వం కుటిల నీతిని ప్రదర్శించారన్నారు. ఈ మహాధర్నాలో సీతారాంతో పాటు ఆమదాలవలస మునిసిపాలిటీ 6వ వార్డు వైసీపీ ఇంఛార్జి సనపల రాజు బ్రదర్స్ కూడా తమ అనుచరులతో, వందలమంది కార్యకర్తలతో సంఘీభావం తెలిపి రైతులకు అండగా పోరాటం సాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు సకాలంలో అందాల్సిన ఎరువులు పక్కదారి పట్టి కొంత మంది బడాబాబుల చేతుల్లోకి చేరడంతో చిన్న మధ్యతరహా రైతులు వారి గోడు ఎవరికి విన్నవించుకోవాలో సతమతమవుతున్నారు. ఇదే సమయంలో పలువురు రైతులు వచ్చి సనపల రాజు బ్రదర్స్ దగ్గర వారి గోడు వినిపించుకున్నారు. రాజు బ్రదర్స్ చొరవ తీసుకుని అగ్రికల్చర్ ఏ ఏ.డి తో మాట్లాడి ఏ .ఓ ద్వారా సచివాలయంకు ఎరువులు తెప్పించడం జరిగింది .ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు తమ్మినేని చిరంజీవి నాగ్ , సనపల రాజు బ్రదర్స్ కి రైతులు ఆనందభాష్పాలతో కూడిన కృతజ్ఞతలు తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్న నిజాన్ని నేడు నేతలు రుజువు వేశారని రైతులు తెలిపారు.

# రాష్ట్ర మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో లజెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులకు ద్వితీయ స్థానం






**తిరుపతి జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి** ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన నేషనల్ స్పోర్ట్స్ డే పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు రాష్ట్రస్థాయి మహిళల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ద్వితీయ స్థానం సాధించారు. ఈ అద్భుతమైన విజయాన్ని సాధించిన బృందంలో దేవిశ్రీ, సాగరిక, లక్ష్మి, రాజేశ్వరి, జలజాక్షి ఉన్నారు. ఛాంపియన్ కప్‌ను విద్యార్థినులకు రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) చైర్మన్ ఏ రవి నాయుడు అందించారు. ఈ కార్యక్రమంలో విజేతలను అభినందిస్తూ, వారి కృషిని, పట్టుదలను ప్రశంసించారు. ఈ విజయం సాధించడంలో విద్యార్థినులకు బాక్సింగ్ కోచ్ బి సురేంద్రబాబు అందించిన శిక్షణ ఎంతో సహాయపడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మురళి మాట్లాడుతూ, విద్యార్థుల అంకితభావం, కోచ్ అందించిన మద్దతు వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.డి. గణేష్, ఉపాధ్యాయులు లీలా ప్రతాప్, వెంకట ముని, కృష్ణమూర్తి, కృష్ణవేణి, కాత్యాయని తదితరులు పాల్గొన్నారు.

# బంగారు కుటుంబాల ఆర్థిక పురోగతి కోసం చర్యలు



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బంగారు కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. బాపట్ల మండలంలోని ఈతేరు గ్రామంలో సోమవారం ఆయన 15 బంగారు కుటుంబాలకు పంపిణీ చేసిన గేదెలను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, పి-4 విధానంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక చేయూతను బంగారు కుటుంబాలు పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈతేరు గ్రామంలో మొత్తం 150 బంగారు కుటుంబాలను గుర్తించామని, అందులో 12 ఎస్టీ కుటుంబాలు, 115 ఎస్సీ కుటుంబాలు ఉన్నాయని, మిగిలినవి ఇతర వర్గాలకు చెందినవని తెలిపారు.ప్రాథమికంగా 15 కుటుంబాలకు రూ. 50 వేల నుంచి గరిష్టంగా రూ. 2 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించామన్నారు. గేదెల పెంపకం, చేపల వ్యాపారం, కిరాణా, ఫోటో స్టూడియో, బట్టల వ్యాపారం, వ్యవసాయ రంగాలకు తగిన ఆర్థిక సహాయం అందించామన్నారు. మొత్తం. 15.30 లక్షలతో శాశ్వత జీవనోపాధిని కల్పించామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాలు ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్‌డీఎ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా మాజీ ఎంపీటీసీ నాగభూషణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## గుంజవరం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ వృద్ధులకు అందజేసిన..

సర్పంచ్ కలుం. బాపిరాజు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 1** పోలవరం మండలంలోని గుంజ వరం గ్రామం నందు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పేదల సేవల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొని గుంజవరం గ్రామంలో వృద్ధులకు వితంతువులకు పెన్షన్ అందజేసిన ప్రగడపల్లి సర్పంచ్ కలుం బాపిరాజు, ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ రమాదేవి, సచివాల సిబ్బంది పెన్షనర్లు పాల్గొన్నారు.

## 22వ వార్డులో పెన్షన్స్ పంపిణీ కార్యక్రమం లో కూటమి నాయకులు



**గుంతకల్లు సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామీ ఆధ్వర్యంలో స్థానిక 22వ వార్డు నందు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మా కంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్బంగా 22వ వార్డు లోని వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇంటికి పెద్ద కొడుకులాగా ఉండి అవ్వా తాతలకు అండగా నిలిచారన్నారు.అదే విదంగా గత నెల సదరం పెన్షన్ లో అర్హత అయినటువంటి కొంతమంది తీసేయడం జరిగిందని ప్రచారం జరిగింది. కానీ కూటమి ప్రభుత్వం వారి యొక్క కూడా తీసేయకుండా పింఛన్లు అలాగే కంటిన్యూ చేసేందుకు అవకాశం కల్పించి వారికి కూడా పెన్షన్ ఇవ్వడం జరిగింది.ఇది ఎంతో ఆనంద దాయకం ఎందుకంటే కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ మహిళ కు వికలాంగులకు చంద్రబాబు నాయుడు ఎటువంటి ఆంక్షలు లేకుండా వారికి పెన్షన్లు అందిస్తున్నందుకు ధన్యవాద ములు తెలిపారు.ఈ కార్యక్రమంలో 22వ వార్డు ఇంచార్జ్ గుజిరి మహమ్మద్ ఖాజా మరియు కూటమి నాయకులు కొలిమి రామాంజనేయులు, మాజీ కౌన్సిలర్ యాస్మిన్, కే వలీ భాష,గుజిరి సురేష్ సైపుల్ల,జయ రామ్ మరియు సచివాలయం సిబ్బంది. అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేనాని జన్మదినాన్ని కూటమి ఆధ్వర్యంలో ఘనంగా

నిమ్మనపల్లి పవన్ కుమార్



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 1( ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లె సర్కిల్ నందు సెప్టెంబర్ 2 న లికూటమి నాయకుల ఆధ్వర్యంలో జనసేనాని, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించబడతాయని జనసేన లక్కిరెడ్డిపల్లె మండలం ఇంచార్జ్ నిమ్మనపల్లి పవన్ కుమార్ తెలియజేశాడు ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో ఇప్పటివరకు ఎటువంటి అవినీతి మచ్చ లేని నాయకుడు పవన్ కళ్యాణ్ అని, ఆయన ఆధ్వర్యంలో జనసేన లో పనిచేయడం చాలా గర్వంగా ఉందని తెలియజేశాడు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ ఆయనకు ఇచ్చినటువంటి శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాడని కొనియాడారు అలాంటి నాయకుని పుట్టినరోజును కూటమి ప్రభుత్వంలో ఉన్న మనమందరం కలిసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చాడు ఈ కార్యక్రమం లక్కిరెడ్డిపల్లె సెంటర్ నందు నాలుగు గంటల నుంచి ఐదు గంటల మధ్యలో జరుగునని తెలియజేశాడు జనసేన నాయకులు కార్యకర్తలు టిడిపి నాయకులు కార్యకర్తలు బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరాడు.

## పింఛన్లు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్




**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సూచించారు. సోమవారం బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో కలెక్టర్ పింఛన్‌ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను కలెక్టర్ స్వయంగా అడిగి పింఛన్లు సకాలంలో అందుతున్నాయా, సిబ్బంది సక్రమంగా పంపిణీ చేస్తున్నారా అని తెలుసుకున్నారు. పంపిణీ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, ఇద్దరు వితంతు, వృద్ధులు, మంచం పట్టిన వారికి చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా మాజీ ఎంపీటీసీ నాగభూషణ కుమారి గ్రామ సర్పంచ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రజా సమస్యలను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన వినతిపత్రాలు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి వెంటనే పరిష్కార మార్గం చూపారు. సంబంధిత అధికారులకు ఫిర్యాదులు పంపించి, నిర్లక్ష్యం చూపిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.వార్తాపత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలపై స్పందించిన కలెక్టర్, ఆయా శాఖల అధికారులను ప్రశ్నించి వివరణలు తీసుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచేలా కృషి చేయాలని సూచించారు. చెత్తను తగలబెట్టడం, కాల్వల్లో పడవేయడం వంటి చర్యలు మానుకొని, తడి పొడి చెత్తను డంపింగ్ యార్డులకే తరలించాలని ఆదేశించారు.కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇచ్చినప్పటికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. దీనిపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో బ్యాంకర్లతో సమావేశాలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ రాయితీపై డ్రోన్లు డ్రోన్ కార్పొరేషన్ నుంచే కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రంగసముద్రం చెరువులో ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం

**బద్వేల్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** కడపజిల్లా పోరుమామిళ్ల మండలం లోని రంగసముద్రం చెరువులో ఆక్ర మణలను తొలగింపు పనులు నీటి సంఘం చైర్మన్ చెరుకూరివీరచెంద్రా యుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. పోరుమామిళ్ల మండలం లోనిరంగ సముద్రం, గురప్పగారిపల్లి గిరినగర్, కమ్మవారిపల్లి గ్రామాలప్రజలు,రైతు లకు సాగునీటిని అందించేందుకు రంగసముద్రం గ్రామసమీపంలో దాదాపు 135 ఎకరాలు విస్తీర్ణంలో చెరువు నిర్మాణంజరిగింది .రైతులకు ఎంతో ఉపయోగపడుతున్న చెరు వును కొందరు రాజకీయాన్ని అడ్డు పెట్టుకుని ఆక్రమణలకు తెరలేపారు ఇటీవల నీటి సంఘం చైర్మన్ గా ఎంపికైన చెరుకూరి వీరచెంద్రాయు డు ఆక్రమణ లు తొలగింపుకు తెలు గుదేశం పార్టీ ఇంచార్జి రితీష్ రెడ్డి, ముఖ్యమంత్రి మొదలుకొని తహ శీల్దార్ వరకు అర్జీలు పెట్టారు.దీంతో జిల్లాకలెక్టర్ స్పందించి లక్షా యాభై వేలరూపాయలు మంజూరుచేశారు. దీంతో సోమవారం తెలుగు దేశంపార్టీ నేతలుచెరుకూరి చెన్నరాయుడు, కృష్ణంపల్లి కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి, రాజా, రామిరెడ్డి లు



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ తనకున్న దన,కండ,రాజకీయ బలా నికి, భూమాయలకు అడ్డేవ్వరోస్తారని వచ్చినా తట్టుకోగలరా అనేధైర్యం తో యథేచ్ఛగా ఆక్రమించి భూము లు తయారు చేసి, పంటలు సాగుచే స్తున్న విషయాలను రంగసముద్రం చెరువు ఆయకట్టుచైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు జిల్లాకలెక్టర్, ముఖ్య మంత్రి చంద్ర బాబునాయుడు, లోకేష ్,రెవెన్యూ, పంచాయతీ రాజ్, నీటిపారుదల శాఖ అధికారులు మంత్రులకు అనేక పర్యాయాలు లెక్క లేనన్ని అర్జీలు సమర్పించారు. దీంతో కలెక్టర్ ఆక్రమణ ల తొలగిం పుకు ఆదేశాలు ఇచ్చారు దీంతో చైర్మన్ వీరచెంద్రాయుడు చెరువు చుట్టూ ట్రెంచింగ్ చేసేందుకు పనులు ప్రారంభించారు.

# పురస్కారం అందుకున్న డా బూసి వెంకటస్వామి సన్మానించిన కళాశాల బృందం.

**పోదూరు, సెప్టెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**దక్షిణాది రాష్ట్రాలలో అత్యంత ప్రతిభా వంతులైన, వివిధ రంగాలలో నిష్ణాతులైన వారికిచ్చే డా సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారాన్ని అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాల తెలుగు శాఖాధిపతి డా బూసి వెంకటస్వామి అందుకున్నారు .ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డా తిరువీధుల రాజరాజేశ్వరి, అధ్యాపక సిబ్బంది డా బూసి వెంకటస్వామి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా రాజరాజేశ్వరి మాట్లాడుతూ తమ కళాశాల అధ్యాపకుడికి జాతీయ స్థాయిలో ప్రతిభాపురస్కారం అందుకోవటం కళాశాలకే గర్వకారణమన్నారు. విద్యార్థుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ నిరంతర కృషి చేస్తున్న వెంకటస్వామి వంటి అధ్యాపకులు ఉంటే కళాశాల ప్రగతిపథంలో నడుస్తుందని ప్రతి ఒక్కరూ పురస్కార గ్రహీత అడుగుజాడలలో నడచి కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. మంచి అధ్యాపకులు ఉన్న చోట విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధి



చెందుతారన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు అకడమిక్ గా అభివృద్ధి చెందితే న్యాక్ లో మంచిగుర్తింపు లభిస్తుందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి కృష్ణ, వెంకటస్వామి, సాహిత్యసేవను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో ఆర్డినేటర్ కె భద్రాచలం,అకడమిక్ కో ఆర్డినేటర్ డా వి యామిని, జంతుశాస్త్ర విభాగాధిపతి డా యం రామకృష్ణ, అర్థశాస్త్ర విభాగాధిపతి డా సిహెచ్ ఉషారాణి,అధ్యాపకులు వంశీ సుబ్బరాయన్ ,పి శ్రీనివాసరావు,డా వి విజయలక్ష్మి,జి డి శ్రీనివాసరావు, రవికుమార్ ,రమేష్ బాబు, శివకృష్ణ, మన్మధరావు, పార్థసారధి, శ్రీదేవి, ఆశాజ్యోతి, దుర్గేశ్వరి, స్వర్ణలత, మహేష్ , రోహిత్ ,యం శిరీష, జ్యోష్న, హెప్సిబా, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి కురసాల కన్నబాబు కుటుంబానికి మాజీ స్పీకర్ తమ్మినేని పరామర్శ

**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి కురసాల కన్నబాబు తండ్రి సత్యనారాయణ ఇటీవల కన్నుమూసిన విషయం తెలిసిందే. ఈ వార్త తెలుసుకున్న శ్రీకాకుళం వైసీపీ పార్లమెంట్ ఇన్చార్జి, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం బుధవారం కాకినాడలోని కన్నబాబు నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ముందుగా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించిన ఆయన, మరణానికి గల కారణాలను తెలుసుకున్నారు. అనంతరం కన్నబాబు కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని కోరుతూ ఓదార్చారు.ఈ సందర్భంలో తమ్మినేని మాట్లాడుతూ, “సత్యనారాయణ గారు సత్ప్రవర్తన, సత్ప్రజ్ఞలతో అందరికీ ఆదర్శప్రాయులు. ఆయన మృతితో కుటుంబానికి మాత్రమే కాక, పరిసర ప్రాంతాలకు కూడా తీరని లోటు ఏర్పడింది” అని పేర్కొన్నారు. ఇటువంటి కష్టకాలంలో కుటుంబ సభ్యులు ఆత్మస్థైర్యం కోల్పోకూడదని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కె వి జి సత్యనారాయణ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియ విజయమ్మ ,కళింగ కార్పొరేషన్



మాజీ చైర్మన్,కళింగ కుల రాష్ట్ర అధ్యక్షులు దుంపల రామారావు ( లక్ష్మణరావు) రాష్ట్ర ఇంటలెక్చువల్ కార్యదర్శి రామకృష్ణ రావు జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు మాజీ డీసీసీబీ డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు రాష్ట్ర బూత్ కమిటీ కార్యదర్శి అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు రణస్థలం ఎంపీపీ పిన్నింటి సాయి బూర్జ ఎంపీపీ కర్నెనా నాగేశ్వరరావు బూర్జ జడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు మాజీ డి సి ఎం ఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు కొత్తూరు మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ



అధ్యక్షులు గుమ్మడి రాంబాబు పొందూరు మండల మాజీ అధ్యక్షులు పప్పల రమేష్ అడ్వొకేట్ సింగూరు మోహనరావు జిల్లా విద్యర్థి విభాగం అధ్యక్షులు ముత్తా విజయ్ నియోజకవర్గ విద్యర్థి విభాగం అధ్యక్షులు మామిడి కిరణ్ మండల యువజన విభాగం అధ్యక్షులు మామిడి శ్రీను బెండి అప్పలనాయుడు కౌశిక్ డొంకల పర్తి సర్పంచ్ వావిలాపల్లి మురళి లాక్కుపురం సర్పంచ్ వియ్యపు కృష్ణ తదితర వైస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు

# జీనబాడు గ్రామంలో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పింఛన్లు పంపిణీ చేసిన రాష్ట్ర జి.సి.సి చైర్మన్ శ్రావణ్ కుమార్ .

**అనంతగిరి మండలం. సెప్టెంబర్ 1. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** ప్రజా పాలన అంటే ఏ విధంగా ఉంటుందో కూటమి ప్రభుత్వం చూపిస్తుంది. అందులో భాగమే పింఛన్ల పంపిణీ కార్యక్రమం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం జీనబాడు గ్రామపంచాయతీ పరిధి జీనబాడు గ్రామంలో సోమవారం నాడు ఒకటవ తేదీన వృద్ధులకు. వికలాంగులకు. వితంతువులకు పంపిణీ చేసిన పింఛన్ల కార్యక్రమంలో రాష్ట్ర జి.సి.సి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని ఇంటింటా తిరిగి వృద్ధ మహిళలకు పింఛన్లు అందజేశారు. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అనంతరం చైర్మన్ శ్రావణ కుమార్ గ్రామంలో పర్యటించి ప్రజల యొక్క సుఖ దుఃఖాలు. సమస్యలు.ప్రభుత్వ పథకాలయొక్కతీరుతేన్నేలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం పాలన సంతృప్తికరంగా ఉందని సమయానికి పథకాలు సక్రమంగా అమలవుతున్నాయని స్థానిక ప్రజలు సమాధానం ఇవ్వడంతో చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు ప్రవేశపెట్టిన పథకాలను నేడురాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ వృద్ధులకు 4.000 వేలు.ఒంటరి మహిళలకు ఒక్కొక్కరికి 4.000 వేలు. వికలాంగులకు 6.000 వేలు. పక్షవాతంతో బాధపడుతున్న వారికి 15.000



వేలు.చికిల్ సెల్ ఏనోమియా వారికి 10.000 వేల రూపాయలు అందించడం జరుగుతుందని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు గత వైసిపి ప్రభుత్వం చేపట్టలేదని పూర్తిగా అభివృద్ధిని కుంటుపరిచిందని గిరిజన ప్రాంత విషయానికొస్తే ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా విస్మరించిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రియతమ నేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టి రాష్ట్రం అభివృద్ధి బాటలో నడిచే విధంగా పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి. మరియు పంచాయతీ.సచివాలయ సిబ్బంది తదితర అధికార బృందం. మండల తెలుగుదేశం పార్టీ నాయకులు. గాలి నరేంద్ర. లక్ష్మణ్. సుందర్ రావు. సీనియర్ నాయకుడు శివ. మాజీ ఎంపీటీసీ దేవుడు. చంటి.సురేష్. కృష్ణంరాజు బిడ్డ మహేష్. సన్నీ బాబు తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ ఒడికి గణనాథుడు

- కోలాహలంగా గణేషుని నిమజ్జనం
- డీజే పాటలతో యువకుల కేరింతలు
- మేళ తాళాలతో పురవీధులలో ఊరేగింపు



**పొందూరు, ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక పంచమ నవరాత్రులు ముగించుకుని పొందూరు మండలం తోలాపి గ్రామంలో దేవాంగుల వీధిలో కొలువుదీరిన గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుకున్నాడు.చివరి రోజు కావడంతో ముందుగా పురోహితులు వినాయకుడికి వేద మంత్రాలతో ప్రత్యేకంగా కుంకుమ పూజలు,దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనం మీద వినాయకుడిని ఎక్కించి మేళ తాళాలు , డప్పు వాయిద్యాల మధ్య నిమజ్జన కార్యక్రమాన్ని ఆరంభించారు. యువతీ , యువకులు ఉత్సాహంగా డీజే పాటలకు డాన్సులు వేశారు. గణపతి బప్పా మోరియా ,జై బోలో గణేష్ మహారాజ్ కి జై అంటూ పురవీధులు మారుమ్రోగాయి. భక్తులు,యువతీ ,యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మళ్ళీ రావయ్యా గణనాథా అంటూ వినాయకుడిని గంగమ్మ ఒడికి చేర్చారు.

## బసవి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన యువనేత రితేష్ రెడ్డి



**బద్వేల్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ నియోజకవర్గానికి చెందిన జనసేనపార్టీ నాయకులు పి ఓ సి బసవి రమేష్ బ్రెయిన్ డెడ్ తో మరణించారనే వార్త తెలియగానే బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి బద్వేల్ మున్సిపాలిటీలోని శ్రీకృష్ణదేవరాయ నగర్ 4వ వీధిలో ఉన్న వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణనాధుని ఊరేగింపు హాజరైన టిడిపి రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్



**సిద్ధవటం సెప్టెంబర్ 1** మండలంలోని పాలకొండ్రాయిని పల్లెలో సోమవారం సాయంత్రం వినాయక చవితి ఉత్సవాల కు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య,, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి హరి ప్రసాద్ లో ముఖ్య అతిథిగా హాజరయ్యారు వీరికి గ్రామ ప్రజలు పూలమాలవేసి శాలువాను కప్పి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కడప నగరం నుంచి 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**బద్వేల్ సెప్టెంబర్ 1 ( ప్రజా జ్యోతి న్యూస్)** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వై.ఎస్. షర్మిల రెడ్డి గారు మరియు కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్ గౌస్ పీర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ గారి ఆధ్వర్యంలో కడప నగరంలోని 25 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో 43వ డివిజన్ నుండి సయ్యద్ అబ్దుల్ రౌఫ్, 29వ డివిజన్ నుండి షేక్ మైనుద్దీన్ వంటి నాయకులు ఉన్నారు. వీరితో పాటు షేక్ ఇస్మాయిల్, షేక్ షరీఫ్ అహ్మద్, సయ్యద్ హషూమ్ (షమీరి), సయ్యద్ అసద్, సయ్యద్ అయూబ్ జాన్, షేక్ రియాజ్, సయ్యద్ కరిముల్లా, షేక్ మహమ్మద్ గౌస్, షేక్ షాకీర్ హుస్సేన్, షేక్ అబ్దుల్ మునాఫ్, సయ్యద్ ఖలీల్, షేక్ ఖలీమ్, షేక్ మౌలా, సయ్యద్ అన్సార్ అలీ, షేక్ నదీమ్, సయ్యద్ ఇంతియాజ్, షేక్ అబ్దుల్ కలాం, సయ్యద్ రహమతుల్లా, షేక్ జావిద్ మరియు షేక్ మక్బూల్ లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కడప నగరంలోని వివిధ డివిజన్లో ఇన్చార్జులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకొల్లు నియోజకవర్గంలో మెడికల్ కాలేజీ లెక్కడ ?,

ప్యాక్టరీలెక్కడ ?. వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ.



**పోదూరు, సెప్టెంబర్ 1,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పాలకొల్లు నియోజకవర్గం లో మెడికల్ కాలేజీలెక్కడ, ప్యాక్టరీలు ఎక్కడ ? వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు కూటమి ప్రభుత్వాన్ని ప్రకటించారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సోమవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపి మాట్లాడుతూ ఎంప్లాయిమెంట్ కలిగించే పెద్ద పెద్ద ఫ్యాక్టరీలు లేవు, పై చదువులు చదివేందుకు పెద్ద పెద్ద కాలేజీ లు లేవు అని ఏద్దేవేశారు.వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉండగా జగన్ మోహన్ రెడ్డి పాలకొల్లు నియోజకవర్గానికి మెడికల్ కాలేజీ ఓ వరంగా ఇచ్చారన్నారు.ఆ మెడికల్ కాలేజీ పాలకొల్లు నియోజకవర్గం లో గల దగ్గులూరు లో స్థలం సేకరించి రూ. 475 కోట్ల తో మెడికల్ కాలేజీ నిర్మాణం ప్రారంభం చేసి సుమారు 40 కోట్లు వరకూ వర్క్ చేసారన్నారు.అయితే కాలేజీ నిర్మాణం వర్క్ జరుగుతుండగా ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో గల కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిందని రామానాయుడు మంత్రి అయ్యేరు కానీ ఆ మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు మాత్రం ఆగిపోయి ఏడాది న్నర కావస్తున్నా ఇంకా మెడికల్ కాలేజీ నిర్మాణం పనులు పునః ప్రారంబించక పోవడం సిగ్గుచేటు అన్నారు. పాలకొల్లు నియోజకవర్గం లో గల తెలుగు దేశం నాయకులు సోషల్ మీడియా లో ఇచ్చిన విడియో కౌంటర్లు ఒక్కోక్కరిది ఒక్కో లా ఉండటం తో పలు సందేహాలును వ్యక్తం అవుతున్నాయన్నారు. అందుకే అసలు మెడికల్ కాలేజీ నిర్మాణం జరుగుతుందా.? జరగదా?? నియోజకవర్గం లో ప్రజలు అనుకుంటున్న సందేహాలకు స్థానిక శాసన సభ్యులు మంత్రి నిమ్మల రామానాయుడు క్లారిటీ ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉంది అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున ప్రశ్నిస్తునా నన్నారు.

# అశ్విని సాయి వెంచర్ లో వినాయక పూజలు





**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 1 కర్నూలు జిల్లాలో** అశ్విని సాయి రేణుకా ఎల్లమ్మ వెంచర్ లో 5రోజులుగా వినాయకుని పూజలు నిర్వహించాము,ఈ రోజు లక్ష్మి గణపతి హోమం,పూర్ణాహుతి కార్యక్రమం,లడ్డు మరియు కలిసం వేలం సాయత్రం నిమజ్జం చేస్తున్నాం,ఈ మా వెంచర్ లో మా ఓనర్ ఇచ్చిన మాట ప్రకారం ఏమి అభివృద్ధి చేయకపోవటం వల్ల కమిటీ హాల్, కాంపౌండ్ గోడ లాంటివి లేకపోవటం వల్ల స్వామి కార్యక్రమం ఆరుబయట నే చేయవలసి వస్తుంది,2010 లో మొదలు పెట్టిన ఈ వెంచర్ జిలానీ భాష,వెంకట సుబ్బయ్య,సుధాకర్ మొదలగు పెద్దలు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,పార్క్,మీటింగ్ హాల్, మెడిటేషన్ హాల్ అని కల్లబొల్లి మాటలు చెప్పి మమల్ని మోసం చేశారు.ఎక్కడో నివాసం ఉండే మేము ఆ మాటలు నమ్మి వచ్చి ఇక్కడ ఏ సదుపాలు లేక అడివి లో ఉన్నట్లు జీవిస్తున్నాము.రేపటి మా పిల్లల భవిష్యత్తు, భావితరాలకు ఏమి సమాధానం చెప్పాలో అర్థం కాని పరిస్థితి ఉంది . పోయిన సంవత్సరం వినాయక చవితి మేము వెంచర్ రోడ్ లో చెయ్యవలసి వచ్చింది . అప్పుడు వెంచర్ లో కమ్యూనిటీ హాల్ నిర్మిస్తాము అని అగ్రిమెంట్ చేశారు, మేము ఇక్కడ అన్ని డిపార్ట్మెంట్ల ఉద్యోగస్తులం ఆ కమ్యూనిటీ హాల్ లు వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలని అనుకున్నాము.వారు ఆ అగ్రిమెంట్ ఇవ్వకపోగా మేము ఈ సంవత్సరం కూడా వెంచర్ రోడ్ లో నే మేము వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాము. మమ్మల్ని ఇలాంటి పరిస్థితి కి తీసుకువచ్చిన జిలానీ గారి మీద చర్యలు తీసుకోవాలని మనవి. కనీసం వచ్చే సంవత్సరానికి అయినా తగిన సదుపాయాలు ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాము అని ఆశ్రి వెంచర్ అసోసియేషన్ సభ్యులు, బాలకృష్ణ, పరమేశ్వరి, లీలానాథ్ శర్మ ,మనోహర్ , సుధ, రాధిక,బాలాజీ ,తదితరులు తెలియజేశారు .

# సేవాభావం చాటిన పంచాయతీ కార్యదర్శి గౌతమ్





– 40 మంది నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ

**కాకినాడ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలంలోని ఈ గోకవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లొండ గౌతమ్ చూపించిన మానవతా గుణం అందరికీ ఆదర్శంగా నిలిచింది. గ్రామంలోని ఎంపియుపి స్కూల్‌లో చదువుతున్న 40మంది గిరిజన నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేసి చదువులో ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ, “విద్య ద్వారా మాత్రమే పేద పిల్లల భవిష్యత్తు ప్రకాశవంతం అవుతుంది. వారికి కావలసిన సహాయం చేయడం నా కర్తవ్యం. ఇకపై కూడా విద్యార్థుల అవసరాలు తీర్చడానికి నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాను” అని హామీ ఇచ్చారు. ఆయన హృదయపూర్వక స్ఫూర్తి చూసి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసి ఘనంగా సన్మానించారు. ప్రజలు మాట్లాడుతూ, “ఇలాంటి మంచి మనసున్న అధికారులు గ్రామానికి వరం. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ముందుకు వస్తున్న గౌతమ్ సేవలు మరపురానివని ప్రశంసించారు. పేద పిల్లల చదువులో తోడ్పడటమే నిజమైన సేవ అని ఆయన ఆచరణలో చూపించారు. ఇలాంటి సేవా భావం ఉన్న అధికారులు ఉంటే గ్రామాభివృద్ధి సుసంపన్నంగా కొనసాగుతుందనడంలో సందేహం లేదు.

# లక్ష్మీపురంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం






ముఖ్యఅతిథి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 1 కర్నూలు** కూటమి ప్రభుత్వం లో రాష్ట్ర ప్రజలు సంతోషం గా ఉన్నారు అని పాణ్యం మెల్యే గౌరు చరితా రెడ్డి అన్నారు. సోమవారం కర్నూల్ నగరం లో ని 28వ వార్డులో లక్ష్మీపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి దివ్యాంగులకు, వృద్ధులకు ,వితంతువులకు పెన్షన్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వం లో పెన్షన్ పంపిణీ లబ్ధిదారులకు చేరేది కాదని తెలిపారు ఇప్పుడు నేరుగా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి వెళ్లి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రంలోపు 95% పెన్షన్ పంపిణీ పూర్తవుతుందని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. అనంతరం 28వ వార్డు ఇంచార్జ్ పుల్లారెడ్డి మాట్లాడుతూ... ఓటమి ప్రభుత్వం లో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికే 28వ వార్డు లక్ష్మీపురంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు ఇప్పటికే 50 శాతం పనులు పోతాయి త్వరలో 100% అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కల్లూరు టౌన్ ప్రెసిడెంట్ మురళీమోహన్, టిడిపి సీనియర్ నాయకులు రాధాకృష్ణ తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దిపాలెం లో శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకుని భారీ అన్నసంతర్పణ





**కాకినాడ సెప్టెంబర్ 1(ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలోని కృష్ణాలయంలో సోమవారం భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ప్రత్యేకంగా చిన్నారులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి, శ్రీకృష్ణుడి కరుణకటాక్షంతో లభించిన అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భజనలతో, జైకారాలతో దేవాలయ ప్రాంగణం మార్మోగింది. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు కలిసి భక్తులకు అన్నదానాన్ని వడ్డించగా, సేవా కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగింది. ఆలయ అభివృద్ధి కోసం గ్రామస్తులు ఐక్యంగా ముందుకు రావాలని పెద్దలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు నిరసనగా బాపట్లలో ఆందోళన కార్యక్రమం




**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సోమవారం బాపట్ల జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కొండముది బంగారు బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు కొట్రా వెంకట రామకృష్ణ, కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు, పరిమి మనోహరి, బి. మాధవి రావు, సుబ్రహ్మణ్యం, కే. సునీత, కె. మనియాదవ్, బివివి సత్యనారాయణ, అడపాల కృష్ణ, జువ్వి రాము యాదవ్, బాపట్ల పట్టణ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ, రూరల్ మండల అధ్యక్షుడు పేరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ పర్యవేక్షకులుగా రాంపల్లి జగన్నాథశాస్త్రి, తోటకూర శ్రీనివాసరాజు, మామిడి రమేష్ కుమార్, తమ్మన శ్రీనివాస్ రావు, నాసిన మణికుమార్, నాళం నరేష్, మేడికొండ భరణి రావు, హను ప్రసాద్, అడపాల రామరాజు వ్యవహరించారు.

## నిరుపేదల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం :

డీసీ చైర్మన్ పెన్మెత్స రామభద్ర రాజు

పింఛన్ల పెంపు కూటమి ప్రభుత్వానికే సాధ్యం

ఇంటి వద్దనే లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ



**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, పోడూరు, సెప్టెంబర్ 1:** పింఛన్ల పెంపు కూటమి ప్రభుత్వానికి సాధ్యమని, ఎన్నికల హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని మాజీ ఎంపీపీ, పాలకొల్లు డీసీ చైర్మన్ పెన్మెత్స రామభద్ర రాజు అన్నారు.. పోడూరు మండలం రావిపాడులో సోమవారం పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాలకొల్లు డీసీ చైర్మన్ పెన్మెత్స రామభద్రరాజు మాట్లాడుతూ పేదలను అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ అందించడం ద్వారా అవ్వ తాత, దివ్యాంగుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్నమన్నారు. కూటమి ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతోషంతో, సంతృప్తితో ఉన్నారన్నారు. పేదల ఐక్యతతో కూటమి ప్రభుత్వం ఆశీర్వదించాలని కోరారు.

## చదువుకు తోడ్పాటు 40 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**కాకినాడ సెప్టెంబర్ 1 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలం గోకవరం పంచాయతీ, గోకవరం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి లొండ గౌతమ్ మంచి మనసుతో ముందుకొచ్చారు. స్థానిక ఎంపీ యు పి పాఠశాలలో చదువుతున్న 40 మంది నిరుపేద విద్యార్థులకు చదువుకోడానికి అవసరమైన పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ, పేద విద్యార్థులకు సహాయం చేయడం నాకు ఇష్టం. భవిష్యత్తులో కూడా చదువుకు కావలసిన అన్ని వసతులు అందిస్తాను. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేస్తాను అని హామీ ఇచ్చారు.ఆయన ఉదారత పట్ల గోకవరం ప్రజలు హర్షం వ్యక్తం చేసి, ప్రత్యేకంగా సన్మానించారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు పేదలకు నిజమైన తోడ్పాటు అవుతాయి అని అభినందించారు.

## బౌరువాక సర్పంచ్ కుటుంబానికి మురళీ రాజు పరామర్శ..



**కాకినాడ సెప్టెంబర్ 01( ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ )** బౌరువాక సర్పంచ్ సత్యనారాయణ కుటుంబాన్ని వైసీపీ నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళి కృష్ణంరాజు సోమవారం పరామర్శించారు. వైస్సార్సీపీ సీనియర్ నాయకులు దొడ్డి సత్యనారాయణ భార్య ఇటీవల అనారోగ్యంతో ప్రత్తిపాడు రమణ డాక్టర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని తెలుసుకున్న మురళి రాజు వారిని పలకరించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసిపి కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా తాను అంటగా ఉంటానని మురళి రాజు భరోసా కల్పించారు. ఈ సందర్భంలో ఆయన వెంట పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు

## అధ్వానంగా రోడ్డు పట్టించు కోని ఆర్ అండ్ బి అధికారులు



**తాళ్లపూడి, సెప్టెంబర్1, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలక పల్లి గ్రామం నుండి ప్రక్కిలంక వరకు రోడ్డు ప్రయాణం చేయా లంటే ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రు. ఇటీవల రోడ్డు గుంత లు పూడ్చివేశం అనుకున్నారు కానీ, మళ్లీ యధా స్థితికి వచ్చా యని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ముఖ్యంగా పైడి మెట్ట ఊరి శివారులో ఆర్ అం డ్ బి రోడ్డు మరింత అద్వానం గా తయారయ్యి ప్రయాణికు లకు చుక్కలు చూపిస్తున్నాయి అనడానికి ఏమాత్రం సందేహం లేదు. అసలు ఆర్ అండ్ బి అధికారులు ఉన్నారా లేరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారుల సంగతి ఎలా ఉన్న కనీసం నాయకులైన దృష్టి పెట్టి రోడ్డు వేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేయాలని ప్రజలు కోరుకుం టున్నారు

# ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే తలారి



**తాళ్లపూడి, సెప్టెంబర్1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో వైకాపా నాయకులు యెల్లిన శ్రీనివాస్ నివాసం వద్ద కొవ్వూరు వైసిపి సమన్వయ కర్త మాజీ ఎమ్మెల్యే తలారి సమక్షంలో నాయకులు, కార్య కర్తలు సమావేశం అయ్యారు. అనంతరం గ్రామ సర్పంచ్ గండి. రాంబాబు అధ్యక్షతన బాబు షూరిటీ మోసం గ్యారెం టీ రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తలారి.వెంకట్రావుమాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధినేత చంద్రబాబు అబద్ధపు హామీలు ఇచ్చి బూట కపు మాటలతో అధికారం చే జిక్కించుకున్నారని అన్నా రు. ఒకప్పుడు చంద్రబాబు నాయు డు పవన్ కళ్యాణ్ ను తిట్టి ఇప్పుడు దొంగలంతా కలిసి ఒక కూటమిలా ఏర్పడి ప్రజలను మోసం చేస్తున్నారు అని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుం డా మోసం చేశారని ఎన్నికల్లో ఇచ్చిన కూటమి 15 నెలల పా లనలో ఇప్పటి వరకు సుమా రు 81 వేల కోట్లు ప్రజలు మోస పోయారని అన్నారు. 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహి ళలకు పెన్షన్ ఎక్కడ అని ప్రశ్నించారు. అలాగే అమ్మ ఒడి కూడా అంతంత మాత్రంగానే విద్యార్థులు తల్లిదండ్రులకు అందుతున్నాయని అన్నారు. సంవత్సరానికి 20 లక్షల ఉద్యో గాలు ఇస్తానని లేదంటే నిరుద్యోగ బృతి రూ.3 వేలు ఇస్తాన ని ఇవ్వకపోవడం ఆయన విజ్ఞత కే వదిలేస్తున్నామని అన్నా రు. మహిళలకు నెలకు 15 వందల రూపాయలు గాల్లో కలిసిపోయిందన్నారు. అంతే కాకుండా మహిళలను రైతుల ను విద్యా ర్థులను అందరినీ మోసం చేసిన ఘనత చంద్రబా బు నాయుడుకే దక్కుతుందని అన్నారు. ఇలా ఇచ్చిన హామీ లు అన్ని బూటకమేనని అన్నా రు. ప్రజలు ఇప్పటికే కూటమి ప్రభుత్వంపై అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇచ్చిన మాటని నిలబెట్టుకోలేక పోవడం కూటమి ప్రభుత్వానికే చెల్లిందన్నా రు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ జొన్నకూటి పోసిరా జు, వైకాపా జిల్లా యాక్టవీటి సెక్రెటరీ వంబోలు పోసిబాబు, యెల్లిన శ్రీనివాస్, గూడా. విజయరాజు ,గుంటి. చిన్నబ్బాయి, పోసిన శ్రీకృష్ణదేవరా యలు, చిట్టూరి. అన్నవరం,పిట్టా శ్రీనివాస్, చిక్కాల మహేష్, నూతంగి సురేష్ ,లాయర్. నంద, ఎలోపే. రాజు, బట్టు. సుబ్బారావు, పప్పుప్పల. నాని, కొసన శివ, పెండెం.పోసిబాబు, గౌరిపర్తి. రాజు, నామ ప్రకాశం, మరపట్ల. చిన్నబాబు, ఎడ్ల. నాగబా బు, కొయ్య దుర్గా రావు, యాళ్ళ బాబురావు మరియు వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కర్నూలులో పట్టపగలే వృద్ధురాలు దారుణ హత్య

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 1** కర్నూల్ క్రైం : కర్నూల్ నగరంలోని సాయి వైభవ్ నగర్‌లో సోమవారం మధ్యాహ్నం దారుణ ఘటన చోటుచేసుకుంది. పట్టపగలే కాటసాని శివలీల (70) ను గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మధ్యాహ్నం 12 నుంచి 1 గంటల మధ్య వృద్ధురాలిపై దుండగులు దాడి చేశారు. తలపై బలంగా కొట్టి, ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు, చేతిలో ఉన్న బంగారు గాజులు దోచుకెళ్లారు. ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. వారం రోజుల క్రితం ఇంట్లో పని చేసే పనిమనిషి పని మానేయడంతో, ఈ కోణంపై కూడా కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై కర్నూల్ మూడవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కూతురు ఉమామహేశ్వరి తెలిపిన వివరాల ప్రకారం "రోజుల్లాగే కాలేజీకి వెళ్ళాను. మధ్యాహ్నం 12 గంటల సమయంలో పనిమనిషి ఫోన్ చేసి కొత్త పనిమనిషి వచ్చిందా అని అడిగింది. తర్వాత గంటన్నరకి నా భర్త ఫోన్ చేసి అమ్మగారు హత్యకు గురయ్యారని చెప్పాడు" అని తెలిపారు. పోలీసుల సహాయంతో బాధితురాలిని కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ ఘటనపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఘటనా స్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. దొంగతనమే కారణమా లేక వేరే కోణం ఉందా అన్న దానిపై పోలీసులు అన్ని విధాలుగా దర్యాప్తు చేస్తున్నారు. పట్టపగలే హత్య చేయడం పట్ల ఒకసారి ఉలిక్కిపడ్డారు. కుటుంబ సభ్యుల శోకసంద్రంలో మునిగారు. శివలీలకు ఒక కొడుకు ఒక కూతురు ఉన్నారు. కూతురు ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్నరు. కుమారుడు యూఎస్ఏ లో ఉన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

**సిద్దిపేట :** సిద్దిపేట లో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లో రంగాధంపల్లి లో రోడ్డు పై రాస్తా రోకో నిర్వహించిన పార్టీ శ్రేణులు.బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో అమర వీరుల స్థూపానికి గోదావరి జలాల తో జలా భిషేకం.ఈ సందర్బంగా రాష్ట్ర పార్టీ కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఇతర పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడారు. తెలంగాణ జీవదార కాళేశ్వరం..అలాంటి కాళేశ్వరం పై బురద చల్లుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కు కనువిప్పు కలగాలని. సిద్దిపేట ప్రాంతం లో నిర్మించిన రంగనాయక సాగర్ కాళేశ్వరం లో బాగామే ప్రాజెక్టు లో అంతర్భగమే.ఇది కదా కాళేశ్వరం? అనే నినాదం తో విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో కాళేశ్వరం జలాలతో అమర వీరుల స్థూపనికి జలాభీషేకం చేయడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వ పాలన చూసి.. రాష్ట్రం సాధించిన కెసిఆర్. హరీష్ రావు ల పై.కాళేశ్వరం పై చేస్తున్న కుట్రలు చూసి అమరుల ఆత్మ గోశిస్తుంది.తెలంగాణ తెచ్చినోళ్ల పైనే నిందలా,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి నిందలు. నిర్భభందాలు తప్ప ఎం లేవు,తెలంగాణ ప్రజలారా తెలంగాణ సమాజం మరో సారి సకల జనులు మీలోకొనే సమయం అసన్న మైంది సన్నద్ధం కావాలి.ఎందుకోసం రాష్ట్రం తెచ్చుకొన్నామో అ రాష్ట్రన్ని నాశనం చేసే కుట్రలు జరుగుతున్నాయి. కెసిఆర్ హరీష్ రావు ల పై పై జరిగె కుట్ర తెలంగాణ సమాజం పై జరుగుతున్నట్లే,కెసిఆర్ ఎం పాపం చేసాడని సిబిఐ విచారణ?సమైక్య పాలన లో తెలంగాణ పదం పలకడానికి భయ పడ్డ నాడు..జై తెలంగాణ అని నినదించి తెలంగాణ సాధించిన కెసిఆర్ పైనే నిందలా,తెలంగాణ పదం పలకినందుకు నిందనతెలంగాణ తెచ్చినందకాస్వరాష్ట్రము కోసం పోరాటం చేసినందుకా, కాళేశ్వరం ప్రాజెక్టు ను కట్టినందుకాకాలేశ్వరం ఎవరైతే కూలేశ్వరం అన్నారో వాళ్లే తెలంగాణ పాలిట శనేశ్వరులు. కష్టపడి కేసీఆర్ ప్రాణాలకు తెగించి తెలంగాణను సాధించారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ తెలంగాణ జలసాధకుడు కేసీఆర్. హరీష్ రావు లు.పంచాయతీ ఎన్నికలకు పోతున్న బీఆర్ఎస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకోస మని కెసిఆర్ హరీష్ రావుల పై శిక్ష వేస్తారు. ప్రాణాలు ప్రాణంగా పెట్టి 14 ఏళ్లు తెలంగాణ కోసం పోరాడినందుకు కేసిఆర్ కి శిక్ష వేస్తారా?24 గంటల నాణ్యమైన కరెంటు ఇచ్చినందుకు శిక్ష వేస్తారా?తంబాలములే మారిన చెరువులను గంగాలముల్లా చేసినందుకు శిక్ష వేస్తారా? కేసులు వేస్తారా?నడి ఎండకాలంలో చెరువులు మత్తడి ఉరికేటట్టు జలకళతో నింపినందుకు కేసులు పెడతారా?చెప్పులు లైన్లో పెట్టకుండా ఎరువుల కోసం లైన్ లో నిలిచోకుండా పదేళ్లు ఎరువులు అందించినందుకు కేసులు పెడతారా?ప్రపంచంలో ఎక్కడా లేనటువంటి రైతుబంధు, రైతు బీమా తెచ్చి అన్నదాతను అప్పుల వారి నుంచి బయటకు తెచ్చినందుకు కేసులు పెడతారా? కొనుగోలు కేంద్రాలను పెంచి చివరి గింజదాకా ధాన్యం కొన్నందుకు కేసులు పెడతారా?ప్రాజెక్టులు కట్టినందుకా? రుణమాఫీ చేసినందుకా? ఊరు ఊరు రైతు వేదికలు కట్టినందుకా? కరోనా విపత్తు నుండి ప్రజలను బయటకు తెచ్చినందుకా? ఎందుకు కేసు పెడతారని నేను అడుగుతున్నాను. అసలు కేసులు పెట్టవలసి వస్తే అసలు మీ మీద పెట్టాలి కాంగ్రెస్ ప్రభుత్వం పై రేవంత్ రెడ్డి మీద పెట్టాలి.సగర్వంగా నా తెలంగాణ అనే విధంగా కెసిఆర్ చేస్తే. సర్వ నాశనం చేస్తున్న రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలిరాష్ట్రాన్ని. రాష్ట్ర ప్రతిష్టను తప్పు దోవ పట్టిస్తున్న రేవంత్ రెడ్డి మీద కేసు పెట్టాలిఎస్ఎల్బీసీ కుప్పకూలినందుకు, సుంకిశాల కుప్పకూలినందుకు, వట్టెం పంప్ హౌస్ మునక కొట్టినందుకు, పెద్దబాబు కట్ట కొట్టుకుపోయేటట్టు చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పై కేసులు పెట్టాలి. కొరడాలతో ఎవరిని కొట్టాలి రేవంత్ రెడ్డి? ఎవరిని ఉరితీయాలో చెప్పాలి రేవంత్ రెడ్డి, నిన్నే తీయాలి.ఎస్ఎల్బీసీ, సుంకిశాల కుప్పకూలినందుకు, వట్టెం పంపోస్ మునిగిపోయినందుకు, పాలెం బాబు కొట్టుకుపోయినందుకు నిన్ను శిక్షించాలి రేవంత్ రెడ్డికాళేశ్వరం సమగ్ర స్వరూపం పూర్తిగా బాగుంది. అందులో 228 పిల్లర్లు ఉంటే అందులో ఒక్క మూడు పిల్లర్లు కుంగినందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. రిపేర్ చేస్తే అయ్యే ఖర్చు కూడా చాలా తక్కువ. రిపేరు చేసి రైతులకునీళ్లు ఇవ్వకుండా బురద రాజకీయాలు చేస్తున్నారు. ఈ నిమిషానికి కాళేశ్వరం నీళ్లతోనే పంటలు పండుతున్నాయి. మెదక్ జిల్లా, సంగారెడ్డి జిల్లా, సిద్దిపేట జిల్లా, యాదాద్రి జిల్లా, కరీంనగర్ జిల్లా, వరంగల్ జిల్లా, సిరిసిల్ల జిల్లా ఇన్ని జిల్లాల్లో తాగునీరు, సాగునీరు, పరిశ్రమలకు నీరు అందిస్తున్న కాళేశ్వరాన్ని బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. మీరు ఎన్ని కుట్రలు చేసినా, కేసీఆర్ హరీష్ రావు గారి ఇమేజ్ దెబ్బతీయాలని చూసినా తెలంగాణ ప్రజల నమ్మరు.. బీఆర్ఎస్ ని దెబ్బతీయాలని తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీయకండి. మీరంతా ఏడ్చినా, ఎంత బురద చల్లినా తెలంగాణకు మేడిగడ్డ నీటి గడ్డనే.మేడిగడ్డ వద్దనుకోవడం అంటే గోదావరిలో తెలంగాణ వాటాను వద్దనుకోవడమే. మేడిగడ్డను వద్దనుకుంటే గోదావరి నీళ్లను బనకచర్లకు వదిలినట్టే. గోదావరి నీళ్లను వదిలి రైతులకు కన్నీళ్లు మిగిలించే ఆలోచన చేయకండితక్షణమే కుంగిన పిల్లర్లను రిపేర్ చేసి వృధాగా పోతున్న గోదావరి జలాలను ఎత్తిపోయండి. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడండి అని మేము కోరుతున్నాం. మీరు వేసిన కమిషన్ కోర్టులో నిలబడదు.కానీ ఒక విషయం గుర్తుపెట్టుకోండి. మీరు చేస్తున్న నష్టం, మీరు చేస్తున్న ద్రోహం చరిత్రలో నిలిచిపోతుంది. మీరు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. మీ అరాచకాలు, మీ కుట్రలు మీరు చేస్తున్నటువంటి అక్రమ కేసులు అన్ని లెక్కపెట్టుకుంటాం. వడ్డీతో సహా చెల్లిస్తాం వదిలిపెట్టే ప్రసక్తే లేదు.రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకో,కెసిఆర్ హరీష్ రావు ల చరిత్ర ను చేరిపిస్తే చేదిరేది కాదుతెలంగాణ ఉన్నన్ని రోజులు చరిత్ర లో నిలుస్తారు.కెసిఆర్, హరీష్ రావుల రక్తం తెలంగాణ సమాజం రక్షణ కొరకే.రాష్ట్ర ప్రయోజనాలే వారి తపనవారికే స్వార్థం ఉంటే తెలంగాణ వచ్చేది కాదు తెలంగాణ అభివృద్ధి లో దేశం లో ఆదర్శం గా నిలిచేది కాదు.నువ్ వేసిన నింద నిలిచేది కాదు నువ్ చేసే కుట్ర కొట్టుక పోతుంది.అధికార మదం తో నువ్ చేసే చిల్లర రాజకీయాలకు ఎవరు భయ పడరు. కెసిఆర్ హరీష్ రావు వైపు తెలంగాణ సమాజం ఉంటుంది.



## పేదల సంక్షేమం లక్ష్యంగా సంస్కరణలు తీసుకొచ్చిన చంద్రబాబు నరేంద్ర వర్మ



**బాపట్ల సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశం గర్వించదగ్గ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పాలనలో పేదల సంక్షేమం, అభివృద్ధి దిశగా ఎన్నో సంస్కరణలు అమలయ్యాయని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. చంద్రబాబు 1995లో ప్రజల వద్దకే పాలన, 1997లో జన్మభూమి,క్లీన్ అండ్ గ్రీన్ వంటి కార్యక్రమాలతో ప్రజాకేంద్రీకరణకు నాంది పలికారని ఆయన గుర్తు చేశారు. బీసీలకు ఆదరణ పథకం, ఎస్సీల రక్షణకు పున్నయ్య కమిషన్ అమలు, మహిళలకు స్థానిక సంస్థల్లో 50 పర్సెంట్ రిజర్వేషన్లు కల్పించడం ఆయన దూరదృష్టి పాలనకు నిదర్శనమన్నారు. విజన్ 2020, విజన్ 2029తో విద్యుత్, విద్య, ఆరోగ్యం, ఐటీ, రోడ్ల రంగాల్లో సంస్కరణలు చేసి స్వర్ణయుగాన్ని సృష్టించారని, ఇప్పుడు విజన్ 2047తో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నారని నరేంద్ర వర్మ పేర్కొన్నారు.చంద్రబాబు నాయకత్వంలో పట్టిసీమ-పోలవరం ప్రాజెక్టులు సాగునీటి విప్లవానికి దోహదపడ్డాయని ఆయన అన్నారు. అన్నక్యాంటీన్ల ద్వారా పేదలకు తక్కువ ధరకే భోజనం, డ్వాక్రా ద్వారా మహిళలకు ఆర్థిక బలం కల్పించారని వివరించారు. దేశానికి ఐటీ హబ్‌గా హైదరాబాదు, ఆధునిక పాలనకు డిజిటల్ గవర్నెన్స్ ఆయన విజన్ ఫలితమని నరేంద్ర వర్మ గుర్తు చేశారు.

## మెగా డీఎస్సీ ఫలితాల్లో యువకుడి ప్రతిభ

**- పిజీటి తెలుగు లో స్టేట్ ఫస్ట్ సాధించిన పి ధర్మారావు**

**- ఘనంగా సత్కరించిన కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు**







**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన మెగా డీఎస్సీ ఫలితాల్లో జి సిగడాం మండలం వాంద్రంగి గ్రామానికి చెందిన యువకుడు పట్నాన ధర్మారావు సత్తా చాటుకున్నాడు. పీజీటీ తెలుగు లో 85.5 ఉత్తీర్ణత తో స్టేట్ ఫస్ట్ సాధించి విజయం సొంతం చేసుకున్నాడు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో వెలసియున్న శ్రీ కంచి కామాక్షి ఆలయ ప్రాంగణం వద్ద నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు ,కంచి కామాక్షి ఆలయ కమిటి చైర్మెన్ సింహాద్రి ధనుంజయ రావు మెగా డీఎస్సీ లో విజయం సాధించిన ధర్మారావు ను శాలువాతో ఘనంగా సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమం అధ్యక్షులు కొండపల్లి సూర్యనారాయణ ( రమణ ) ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సి. హెచ్ చంద్ర రావు ,ధర్మవరపు శ్రీనివాస్ రావు (ఎల్. ఐ.సి),తరుణి నాగేశ్వర రావు , కాకినాడ సత్తిబాబు , తరిణి అప్పలరాజు ,కొండపల్లి మధు ,తరిణి సురేష్ ,పట్నాన తిరుపతి రావు , బండారు వెంకటేష్ ,పట్నాన మన్మథ రావు ,కాకినాడ శ్రీనివాస రావు , తరిణి మణికంఠ , బొద్దూరు హరిబాబు ,తరిణి ఉమామహేశ్వర రావు ,కంచి కామాక్షి విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పెంపు కూటమి ప్రభుత్వానికే సాధ్యం

**టిడిపి బద్వేల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి**

**ఇంటి వద్దనే లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ**





**బద్వేల్ సెప్టెంబర్ 1 (ప్రజా జ్యోతి న్యూస్)** పింఛన్ల పెంపు కూటమి ప్రభుత్వానికి సాధ్యమని, ఎన్నికల హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు కి దక్కుతుందని టిడిపి బద్వేల్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి అన్నారు. బద్వేల్ పట్టణం 21 22వ వార్డులలో సోమవారం ఆమె పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి పింఛన్ పంపిణీ అందించడం ద్వారా అవ్వ తాత, దివ్యాంగుల ముఖాల్లో సంతోషాన్ని చూస్తున్నమన్నారు. కూటమి ప్రభుత్వం పాలన పట్ల ప్రజలు సంతోషంతో, సంతృప్తితో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బుల్లెట్ కృష్ణారెడ్డి, జేఎల్ఎం అబ్దుల్ వలి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాళశ్వరంపై హైకోర్టులో విచారణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై సీబీఐ దర్యాప్తు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదివారం అర్ధరాత్రి దాటిన తరువాత నిర్ణయం ప్రకటించింది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికపై కేసీఆర్, హరీష్ రావు హైకోర్టును ఆశ్రయించారు. దీన్ని అత్యవసర పిటిషన్‌గా స్వీకరించి విచారణ చేపట్టాలని హరీష్ రావు లాయర్ కోర్టును కోరారు. తమపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కానీ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. సీబీఐ విచారణ జరిపించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని హరీష్ రావు లాయర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇంతకుముందు అసెంబ్లీలో చర్చించిన తరువాత చర్యలు తీసుకుంటామని అడ్వకేట్ జనరల్ హైకోర్టుకు తెలిపారని హరీష్ రావు లాయర్ గుర్తుచేశారు. కోర్టు ఈ పిటిషన్ విచారణ మంగళవారానికి వాయిదా వేసింది.పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆదివారం సాయంత్రం నుంచి అర్ధరాత్రి 2 గంటలు దాటిన తరువాత సైతం కాళేశ్వరం కమిషన్ నివేదికపై తెలంగాణ శాసనసభలో కీలక చర్చ జరిగింది. గత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,500 కోట్లతో బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 16 లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు హైదరాబాద్ కు తాగునీరు అందించాలని భావించిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత ఉన్నప్పటికీ ఇంజినీర్లు చెప్పినట్లు కాకుండా కేసీఆర్, హరీష్ రావు డిజైన్లు మార్చి రీడిజైన్ పేరుతో వేల కోట్లు కొల్లగొట్టారు అని ఆరోపించారు.

## గుడ్లు తినడం వల్ల డయాబెటిస్ వస్తుందా..?



గుడ్లు పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. అందుకే ఉదయం అల్పాహారం నుండి లంచ్, డిన్నర్ వరకు వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. కానీ, ఇటీవలి కాలంలో ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందా అనే ప్రశ్న తలెత్తింది. ఇంతకీ గుడ్లు తినడం ఆరోగ్యానికి హాని చేస్తుందా.?గుడ్లు పోషకాలతో నిండి ఉంటాయి. కాబట్టి దీనిని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. అందుకే ఉదయం అల్పాహారం నుండి లంచ్, డిన్నర్ వరకు వివిధ రకాల వంటలలో ఉపయోగిస్తారు. కానీ, ఇటీవలి కాలంలో ప్రతిరోజూ గుడ్లు తినడం వల్ల టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందా అనే ప్రశ్న తలెత్తింది. అమెరికన్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ప్రతిరోజూ గుడ్లు తినేవారిలో టైప్ 2 డయాబెటిస్ ప్రమాదం 7శాతం నుండి 15శాతం వరకు పెరుగుతుందని పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా నాలుగు లక్షలకు పైగా ప్రజల నుండి డేటాను పరిశీలించిన తర్వాత ఈ ఫలితం వచ్చింది. అయితే, ప్రమాదం ప్రతిచోటా ఒకేలా ఉండదు. పాశ్చాత్య దేశాలలో గుడ్లను తరచుగా బేకన్, సాసేజ్, తెల్ల రొట్టె, వెన్నతో తింటారు. వీటిలో కొవ్వు, శుద్ధి చేసిన చక్కెర అధికంగా ఉండటం వల్ల డయాబెటిస్ ప్రమాదం పెరుగుతుంది. అయితే, ఆసియా దేశాలలో గుడ్లను కూరగాయలు, బియ్యం లేదా చిక్కుళ్ళతో తింటారు. ఇది గుడ్ల వల్ల కలిగే హానిని తగ్గిస్తుందని అధ్యయనం పేర్కొంది. కాబట్టి, గుడ్లు తినడం హానికరం కాదు. మీరు వాటిని ఎలా తింటారనేది ముఖ్యం. ఉదాహరణకు, గుడ్లను నూనె, నెయ్యి లేదా వెన్నలో వేయించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు, ప్రాసెస్ చేసిన మాంసాన్ని వాటితో కలిపి తినడం వల్ల ప్రమాదం మరింత పెరుగుతుంది. కానీ ఉడికించిన గుడ్లను కూరగాయలు లేదా ధాన్యాలతో తినడం ఆరోగ్యానికి మంచిది. గుడ్లలో అధిక-నాణ్యత ప్రోటీన్, విటమిన్ బి 12, కోలిన్, మంచి కొవ్వులు ఉంటాయి. కాబట్టి గుడ్లు తినడం పూర్తిగా మానేయవలసిన అవసరం లేదు. మీరు ఆరోగ్యంగా ఉంటే మీరు వారానికి 3 నుండి 6 గుడ్లు తినవచ్చు. కానీ, వాటిని ఉడికించిన లేదా కొద్దిగా నూనెతో తినడం మంచిది. మొత్తంమీద గుడ్లు హానికరం కాదు. డయాబెటిస్ ప్రమాదం మీరు వాటిని ఎలా తీసుకుంటారు, వాటితో మీరు ఎలాంటి ఆహారాన్ని కలిపి తింటున్నారు అనే దానిపై ఆధారపడి ఉంటుంది.

## ఈ సమస్యలు ఉన్నాయా? దానిమ్మ జోలికి అస్సలు వెళ్లకండి!



దానిమ్మ తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. అందుకే వైద్యుడు కూడా తరచూ వీటిని తనమని చెప్తూ ఉంటారు. అయితే వీటిని తినడం అందరికీ మంచిదికాదని ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. అవును, కొన్ని వ్యాధులతో బాధపడేవారు, వ్యాధుల నివారణకు మందులు వాడేవారు దానిమ్మ తినడం వల్ల అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే చాన్స్ ఉందని చెబుతున్నారు. దానిమ్మ తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉండటం వల్ల దీనిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. ఇది మన గుండె ఆరోగ్యానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. అందుకే వైద్యులు కూడా దానిమ్మపండు తినాలని సిఫార్సు చేస్తూ ఉంటారు. కానీ కొన్ని వ్యాధులతో బాధపడేవారు వీటిని తినకపోవడమే మంచిదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దానిమ్మలో పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్త నాళాలను సడలించి రక్తపోటును తగ్గించేందుకు సహాయపడతాయి. అందుకే ఇది అధిక రక్తపోటు ఉన్నవారికి ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. కానీ తక్కువ రక్తపోటు (హైపోటెన్షన్) వంటి సమస్యతో బాధపడేవారు దానిమ్మను ఎక్కువగా తినడం హానికరమని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇప్పటికే రక్తపోటుతో బాధపడుతుంటే.. దానిమ్మను తినడం వారిలో రక్తపోటును మరింత తగ్గిస్తుంది. దీని వల్ల దృష్టిలోపం, మూర్ఛపోవడం వంటి సమస్యలు రావచ్చు. చాలా మంది వైద్యులు మీకు ఏదైనా ఆపరేషన్ చేయాల్సి ఉంటే.. కనీసం రెండు వారాల ముందు నుంచే రోగులను దానిమ్మపండు తినకూడదని చెప్తారు. ఎందుకంటే దానిమ్మ రక్తం గడ్డకట్టే ప్రక్రియను ప్రభావితం చేస్తుంది. దీని కారణంగా ఆపరేషన్ సమయంలో అధిక రక్తస్రావం వంటి సమస్యలు ఏర్పడవచ్చు. దానిమ్మలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు మంచిది, కానీ కడుపు సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే ఇందులో ఉండే టానిన్లు కడుపు నొప్పి, గ్యాస్, ఉబ్బరం లేదా విరేచనాలు వంటి సమస్యలను కలిగిస్తాయి. అందుకే జీర్ణసమస్యలు ఉన్నవారు. ఈ పండ్లను ఎక్కువగా తింటున్నట్టుయితే ఒకసారి వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. కొందరు వ్యక్తులకు దాని పండు తింటే అలర్జీ కలుగుతుంది. వీరు ఒకవేళ దానిమ్మ పండును తింటే ముఖం, గొంతులో వాపు, దురద, చర్మంపై దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అనాఫిలాక్సిస్ వంటి సమస్యలు రావచ్చు. శరీర రోగనిరోధక వ్యవస్థ దానిమ్మలో ఉండే కొన్ని ప్రోటీన్లకు ఎక్కువగా స్పందించడం వల్ల ఈ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. దానిమ్మపండు తిన్నా లేదా దాని జ్యూస్ తాగినా మీకు చికాకు, దురద లేదా ఏదైనా చర్మ సమస్య ఉంటే మీరు వెంటనే దానిని తినడం మానేసి వైద్యుడిని సంప్రదించం ఉత్తమం.

## ఈ అలవాటు ఆరోగ్యానికి చాలా డేంజర్..!



ఆరోగ్యానికి ఆహారం ఎంత ముఖ్యమో నిద్ర కూడా అంతే అవసరం. అయితే కొంత మంది అధికంగా నిద్రపోతుంటారు. ఇది సాధారణమని అందరూ అనుకుంటారు. మీరు తెలుసా ఇది విటమిన్ లోపాల వల్ల కలిగే ఓ రుగ్మత. విటమిన్ బి12, ఐరన్, విటమిన్ డి, మెగ్నీషియం లోపాలు అలసట, అధిక నిద్రకు కారణమవుతాయి. నిద్ర లేకపోవడం జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. నిద్రలేమితో బాధపడేవారు తరచుగా మలబద్ధకాన్ని ఎదుర్కొంటారు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, ఇది పేగు అవరోధం వంటి తీవ్రమైన పరిస్థితికి దారితీస్తుంది. నిద్ర లేకపోవడం జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. నిద్రలేమితో బాధపడేవారు తరచుగా మలబద్ధకాన్ని ఎదుర్కొంటారు. దీనికి సకాలంలో చికిత్స చేయకపోతే, ఇది పేగు అవరోధం వంటి తీవ్రమైన పరిస్థితికి దారితీస్తుంది. అతిగా నిద్రపోవడం ఆరోగ్యానికి ప్రమాదకరం. విటమిన్ లోపాలు కూడా అతిగా నిద్రపోవడానికి కారణమవుతాయి. విటమిన్ బి12 శక్తికి అతిపెద్ద వనరు. ఇది ఎర్ర రక్త కణాలను పెంచుతుంది. దీని లోపం అలసట, అధిక నిద్రకు కారణమవుతుంది. విటమిన్ బి12 లోపాన్ని అధిగమించడానికిపాలు, పెరుగు, గుడ్లు, చేపలు, జున్ను తీసుకోవడం మంచిది. ఐరన్ లోపం వల్ల కూడా మెదడు, శరీరానికి తగినంత ఆక్సిజన్ అందదు. దీని వలన అలసట, అధిక నిద్ర వస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి ఆరోగ్యకరమైన ఆహారం ఎంత ముఖ్యమో, నిద్ర కూడా అంతే ముఖ్యం. సరైన నిద్ర లేకపోతే వివిధ ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ నిద్రలేమి మానసిక చికాకును కలిగించడమే కాకుండా గుండె, కడుపు సంబంధిత సమస్యలను కూడా కలిగిస్తుంది. అంతేకాదు నిద్ర లేమి ఆరోగ్యాన్ని నేరుగా ప్రభావితం చేస్తుందని అనేక అధ్యయనాలు సైతం నిరూపించాయి. ఇది కొన్ని లక్షణాల ద్వారా స్పష్టంగా కనిపిస్తుంది. కానీ మనం వాటిని సకాలంలో గుర్తించకపోతే వేలకట్టలేని మూల్యం చెల్లించవల్సి వస్తుంది. దీనితో పాటు నిద్ర లేకపోవడం కూడా కళ్ళపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఒత్తిడి హార్మోన్ అయిన కార్టిసాల్ స్థాయి శరీరంలో విపరీతంగా పెంచుతుంది. చర్మం సున్నితంగా ఉండే ప్రాంతాల్లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది. ఫలితంగా కళ్ళ కింద నల్లటి వలయాలు, మచ్చలు ఏర్పడతాయి.

## కానీ ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు!



ప్యాంక్రియాస్ మన శరీరంలో ఆహారం అరిగించడంలో, రక్తంలో చక్కెర నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. కానీ ఇందులో కణాలు అదుపు లేకుండా పెరిగితే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వస్తుంది. ఈ వ్యాధి మొదట్లో లక్షణాలు తెలియకపోయినా.. తరువాత తీవ్రమవుతుంది. కాబట్టి కొన్ని ముఖ్యమైన సంకేతాలను ముందుగానే గమనించడం అత్యంత అవసరం. ప్యాంక్రియాస్ అనేది మన పొట్ట వెనుక ఉండే ఒక ముఖ్యమైన అవయవం. ఇది మనం తిన్న ఆహారాన్ని అరిగించడంలో, అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ప్యాంక్రియాస్‌లోని కొన్ని కణాలు అదుపు లేకుండా పెరిగితే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వస్తుంది. మొదట్లో ఈ వ్యాధి లక్షణాలు బయటపడవు. కానీ అది ముదిరే కొద్దీ ఇతర శరీర భాగాలకు వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధిని ముందుగా గుర్తించడానికి కొన్ని ముఖ్యమైన లక్షణాలు ఉన్నాయి. మీ చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారితే అది కామెర్లకు సంకేతం. ప్యాంక్రియాస్‌లో కణితి (ట్యూమర్) ఏర్పడితే అది పిత్త వాహికను అడ్డుకుంటుంది. దీని వల్ల రక్తంలో పసుపు రంగు పదార్థం పేరుకుపోతుంది. దీంతో మూత్రం ముదురు రంగులో, మలం రంగు మారడం, చర్మం పసుపు రంగులోకి మారడం జరుగుతుంది. పొట్ట పైభాగంలో మొదలయ్యే నొప్పి వెనుక వైపుకు వ్యాపిస్తే అది ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌కు ఒక ముఖ్యమైన సంకేతం. కణితి పెరిగే కొద్దీ నరాలపై ఒత్తిడి పెరిగి నొప్పి తీవ్రంగా ఉంటుంది. ఈ నొప్పి పదే పదే వస్తుంటే వెంటనే డాక్టర్‌ను కలవాలి. చర్మంపై బిలిరుబిన్ అనే పదార్థం పేరుకుపోతే దురద వస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ఉన్నవారిలో ఇది కామెర్లతో కలిపి ఎక్కువగా ఉంటుంది. చర్మం బాగా దురదగా ఉంటే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి. మీ ఆహారపు అలవాట్లు, వ్యాయామంలో ఎలాంటి మార్పులు లేకుండా బరువు తగ్గుతుంటే అది ప్రమాద సంకేతం. క్యాన్సర్ పెరిగే కొద్దీ శరీరానికి ఎక్కువ శక్తి అవసరం అవుతుంది. అందుకే బరువు తగ్గుతారు. అలాగే కణితి వల్ల పొట్టపై ఒత్తిడి పెరిగి త్వరగా కడుపు నిండినట్లు అనిపిస్తుంది. దీని వల్ల ఆహారం తీసుకోవడం తగ్గుతుంది. మీ కుటుంబంలో ఎవరికీ డయాబెటిస్ లేకపోయినా.. మీకు ఒక్కసారిగా డయాబెటిస్ వస్తే అది ఈ వ్యాధికి ఒక సంకేతం కావచ్చు. కణితి కారణంగా ప్యాంక్రియాస్‌లోని ఇన్సులిన్ తయారు చేసే కణాలు దెబ్బతింటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. మామూలుగా అలసట చాలా కారణాల వల్ల వస్తుంది. కానీ బరువు తగ్గడం, కడుపు నొప్పి, ముదురు మూత్రం లాంటి లక్షణాలతో పాటు తీవ్రమైన అలసట ఉంటే ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌ను నిర్లక్ష్యం చేయకూడదు. ఎంత బాగా నిద్రపోయినా అలసటగా అనిపిస్తే ఇది గమనించాల్సిన లక్షణం.

## గుండె ఆరోగ్యాన్ని కాపాడే దివ్యౌషధం..!





నేటి బిజీ లైఫ్‌లో ప్రజల్లో ఒత్తిడి, ఆందోళన సర్వసాధారణం. దీంతో పాటుగా హార్ట్ ఎటాక్ మరణాల సంఖ్య కూడా పెరిగింది. పెరుగుతున్న గుండెపోటు కేసులను నివారించడానికి ఆయుర్వేదం అద్భుతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం అర్జున బెరడు గుండె సమస్యలకు ఒక వరం అంటున్నారు నిపుణులు.. టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, కౌమరిన్ వంటి దాని ఔషధ గుణాలు గుండె కండరాలను బలపరుస్తాయి. ఆధునిక జీవనశైలి, ఒత్తిడి, సరైన ఆహారం లేకపోవడం వల్ల ఇటీవలి కాలంలో గుండె జబ్బులు సర్వసాధారణంగా మారాయి. ఈ సమస్యకు ప్రధాన కారణం గుండెకు రక్తాన్ని సరఫరా చేసే రక్త నాళాలలో ప్లాక్ ఏర్పడటం. పెరుగుతున్న గుండెపోటు కేసులను నివారించడానికి ఆయుర్వేదం అద్భుతమైన పరిష్కారాన్ని అందిస్తుంది. ఆయుర్వేదం ప్రకారం అర్జున బెరడు గుండె సమస్యలకు ఒక వరం అంటున్నారు నిపుణులు.. టానిన్లు, ఫ్లేవనాయిడ్లు, కౌమరిన్ వంటి దాని ఔషధ గుణాలు గుండె కండరాలను బలపరుస్తాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. అర్జున బెరడు రక్తపోటును సమర్థవంతంగా నియంత్రిస్తుంది. కేవలం రూ. 15 కి లభించే అర్జున బెరడు గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. నేటి బిజీ లైఫ్‌లో ప్రజల్లో ఒత్తిడి, ఆందోళన సర్వసాధారణం. అర్జున బెరడుతో తయారు చేసిన కషాయం ఒత్తిడిని తగ్గించి, మనశ్శాంతిని అందిస్తుంది. అర్జున బెరడులో మెగ్నీషియం, కాల్షియం, పొటాషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి రక్తపోటును నియంత్రించడంలో, గుండె పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. శరీరంలో మనకు తెలియకుండా ఏర్పడే కణతుల పెరుగుదలను నియంత్రించడంలోఉపయోగపడుతుంది. అర్జున బెరడులోని విటమిన్ ఈ కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల అర్జున బెరడు తోడ్పడుతుంది. అర్జున బెరడుతో పాటు, అశ్వగంధ వంటి ఇతర ఆయుర్వేద మూలికలు కూడా గుండె ఆరోగ్యానికి మంచివి. అవి ఒత్తిడిని తగ్గించి గుండెను రక్షిస్తాయి. అందువల్ల అర్జున బెరడును ఉపయోగించడం వల్ల గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చునని ఆయుర్వేదం చెబుతోంది.

# బిజినెస్

## జీమెయిల్ వినియోగదారులకు గూగుల్ వార్నింగ్

ప్రపంచ వ్యాప్తంగా సుమారు 250 కోట్ల జీమెయిల్ వినియోగదారులకు గూగుల్ వార్నింగ్ ఇచ్చింది. అంతర్జాతీయ సైబర్ నేరగాళ్ల నుండి హ్యాకింగ్ దాడులు భారీగా పెరిగిపోయాయని, ఖాతాలపై తక్షణమే ప్రతిఒక్కరూ దృష్టి పెట్టాలని సూచించింది. యూజర్లు తమ పాస్‌వర్డ్‌లను మార్చుకోవడంతో పాటు టూ స్టెప్ వెరిఫికేషన్ అనే అదనపు ఫీచర్ ఖచ్చితంగా ఆన్ చూసుకోవాలని సూచించింది. చిన్నపాటి జాగ్రత్తల ద్వారా సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఖాతాలను సురక్షితంగా ఉంచుకోవాలని పేర్కొంది. ముఖ్యంగా సైబర్ దాడుల వెనుక షైనీహంటర్స్ అనే అంతర్జాతీయ హ్యాకర్ల ముఠా ఉందని గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ ముఠా అనేక సంస్థలపై దాడులు చేసి సైబర్ మోసాలకు పాల్పడినట్టు పేర్కొంది. గతంలో ఐటీ అండ్ టీ, మైక్రోసాఫ్ట్, టికెట్ మాస్టర్ లాంటి దిగ్గజ సంస్థల నుండి కీలక సమాచారాన్ని దొంగలించడంతో షైనీ హంటర్స్ ఉన్నట్టు ఆరోపణలు ఉన్నాయి. హ్యాకర్లు ఫిషింగ్ అనే పద్ధతి ఉపయోగిస్తూ యూజర్లను నమ్మించేలా మెయిల్స్ పంపి వాటి ద్వారా మోసపూరిత పేజీలకు మళ్లిస్తున్నట్టు గుర్తించారు. ఆ పేజీలోకి యూజర్లు వెళితే యూజర్ నేమ్, పాస్‌వర్డ్ ఎంటర్ చేయగానే వివరాలు హ్యాకర్ల చేతికి వెళతాయి. ప్రమాదాన్ని ముందే పసిగట్టిన గూగుల్ యూజర్లకు ఆగస్ట్ 8వ తేదీన ఈమెయిల్స్ పంపి వారిని అలర్ట్ చేసింది.

## సెప్టెంబరు చివర్లో టాటా కేపిటల్ ఐపీఓ




బ్యాంకింగేతర ఆర్థిక సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) టాటా కేపిటల్ తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ఈ నెలాఖర్లో ఉండనుంది. సెప్టెంబరు 22తో ప్రారంభమయ్యే వారంలో పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు కంపెనీ సిద్ధమవుతోంది. ప్రతిపాదిత పబ్లిక్ ఇష్యూ ద్వారా టాటా కేపిటల్ 2 బిలియన్ డాలర్లను (సుమారు రూ.17,200 కోట్లు) సమీకరించాలని అనుకుంటోంది. పబ్లిక్ ఇష్యూ అనంతరం కంపెనీ షేర్లు సెప్టెంబరు 30 కల్లా ఎక్స్ఛేంజీల్లో నమోదుకా వచ్చు. ఇష్యూలో భాగంగా మొత్తంగా 47.58 కోట్ల షేర్లను విక్రయించనుండగా.. ఇందులో తాజా షేర్ల విభాగంలో 21 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా 47.58 కోట్లను కంపెనీ జారీ చేయనుంది. ఓఎఫ్ఎస్ విభాగంలో టాటా సన్స్ 23 కోట్ల షేర్లను, ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) 3.58 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఐపీఓ ద్వారా సమీకరించిన నిధులను మూలధన స్థాయిని బలోపేతం చేసేందుకు, భవిష్యత్ మూలధన అవసరాల కోసం వినియోగించనుంది. ఈ పబ్లిక్ ఇష్యూ విజయవం తంగా పూర్తయితే.. దేశీయ ఆర్థిక సేవల రంగంలో అతిపెద్ద ఐపీఓగా నిలుస్తుంది. అంతేకాకుండా టాటా గ్రూపు నుంచి ఇటీవలి కొన్నేళ్లలో పబ్లిక్ ఇష్యూకు వచ్చిన రెండో సంస్థ అవుతుంది. 2023 నవంబరులో టాటా టెక్నాలజీస్ పబ్లిక్ ఇష్యూకు వచ్చిన సంగతి తెలిసిందే. తొలి పబ్లిక్ ఆఫర్‌కు వచ్చేందుకు సెబీకి ముసాయిదా పత్రాలను సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్ సమర్పించింది. ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూపేణా జరగనుంది. అందువల్ల కంపెనీ ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా ఎటువంటి నిధులు రావు. ఓఎఫ్ఎస్‌లో ప్రమోటరు మోహన్ అగర్వాల్, ప్రమోటర్ గ్రూపులోని మరికొందరు, గ్లోబల్ స్క్రాప్ ప్రాసెసర్స్ కలిపి 4.28 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం సీఎంఆర్ గ్రీన్ టెక్నాలజీస్‌లో ప్రమోటర్లు, ప్రమోటరు గ్రూపునకు 87 శాతం వాటా ఉండగా.. గ్లోబల్ స్క్రాప్ ప్రాసెసర్స్‌కు మిగతా 13 శాతం వాటా ఉంది. రెండేళ్ల పాటు లాభాల్లో కొనసాగడంతో పాటు రూ.800 కోట్ల ఆదాయానికి చేరిన తర్వాత పబ్లిక్ ఇష్యూకు వస్తామని ఎడ్యుటెక్ సంస్థ విన్‌స్పార్క్ ఇన్నోవేషన్స్ లెర్నింగ్ తెలిపింది.

# కొత్త బంకులకు జియో-బీపీ నోటిఫికేషన్




కొన్ని వ్యాపారాలు నిర్వహిస్తే నిత్య కళ్యాణం పచ్చ తోరణంలా సాగుతాయి సంవత్సరం పొడవునా గిరాకీ ఉంటుంది. అలాంటి వ్యాపారాల్లో పెట్రోల్ పంప్ ఒకటని చెప్పవచ్చు. మంచి లొకేషన్‌లో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసినట్లయితే 24 గంటలు గిరాకీ ఉంటుంది. మంచి లాభాలు అందుకోవచ్చు. దీంతో చాలా మంది పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలని అనుకుంటారు. కానీ, ప్రాసెస్ తెలియగా వెనకడుగు వేస్తుంటారు. ఈ బిజినెస్‌లో ఒకసారి పెట్టుబడి పెట్టినట్లయితే ఆ తర్వాత ప్రతి ఏటా ఆదాయం వస్తూనే ఉంటుంది. అయితే ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేయాల్సి వస్తుంది. కొంత అనుభవం సైతం ఉండాలి. అన్ని అర్హతలు ఉంటే పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయడం చాలా సులభమే అని చెప్పవచ్చు. మీరు సైతం పెట్రోల్ బంక్ పెట్టాలని అనుకుంటుంటే మీకో బెస్ట్ డీల్ అందుబాటులో ఉంది. ప్రముఖ ప్రైవేట్ చమురు రిటైలింగ్ కంపెనీ రిలయన్స్ జియో- బీపీ సంస్థ కొత్త బంకులు ఏర్పాటు చేసేందుకు అవకాశం కల్పిస్తోంది. మున్సిపల్ పరిధి, సహా గ్రామీ ప్రాంతాల్లోనూ ఈ బంకులు ఏర్పాటు చేసే అవకాశం ఇస్తోంది. జియో- బీపీ పెట్రోల్ బంకు ఏర్పాటు చేయాలనుకునే వారు అక్టోబర్ 31, 2025 వరకు దరఖాస్తులు సమర్పించే అవకాశాన్ని ఇచ్చింది. ఈ మేరకు సోషల్ మీడియా ఖాతాల్లో అవగాహన కల్పిస్తోంది. పూర్తి వివరాలకు జియో బీపీ అధికారిక వెబ్‌సైట్‌లోకి వెళ్లి తెలుసుకోవడంతో పాటు పేజీ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.జియో బీపీ మొబిలిటీ స్టేషన్ డీలర్‌షిప్ కోసం ప్రత్యేక బ్రోచర్ విడుదల చేసింది జియో బీపీ సంస్థ. నేషనల్, స్టేట్ హైవేల పక్కన లేదా గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే దారుల పక్కన భూమి కలిగి ఉండి పెట్టుబడి పెట్టే సామర్థ్యం ఉన్న వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. డీలర్ ఓన్డ్ డీలర్ ఆపరేటెడ్ ప్రాతిపదికన ఈ రిటైల్ ఔట్‌లెట్లు ఏర్పాటు చేస్తోంది. దరఖాస్తు చేసుకునే సంస్థ యాజమాన్య సంస్థ అయితే యజమాని ఫారమ్ నింపాల్సి ఉంటుంది. భాగస్వామ్య సంస్థ అయితే ప్రతి భాగస్వామి ప్రత్యేక ఫారమ్ నింపాలి. ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అయితే, ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ఎంటిటీగా నింపాల్సిన ఫారమ్. పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అయితే, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీ అనే సంస్థతో నింపాల్సిన ఫారమ్. అలాగే సీఏ ద్వారా తాజా నెట్‌వర్త్ స్టేట్మెంట్ లెటర్ తీసుకురావాలి. కేవైసీ డాక్యుమెంట్లు పాన్, ఆధార్ కార్డు, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ ఉండాలి. అఫిడవిట్ ఉండాలి. ల్యాండ్ డాక్యుమెంట్లు సమర్పించాల్సి ఉంటుంది. అయితే ఇతర ఆయిల్ మార్కెటింగ్ కంపెనీతో సంబంధాలు ఉన్న వారు, దివ్యాగులు, ఏదైనా కేసులో నేరం రుజువైన వారు, ఎన్ఆర్ఐలకు అర్హత ఉండదు. నాన్-రిఫండబుల్ అమౌంట్ రూ.5000 చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని వెబ్‌సైట్లో జియో-బీపీ సంస్థ పేర్కొంది.

# జీఎస్‌టీ రేట్లపై స్పష్టత వస్తే అమ్మకాలు పుంజుకుంటాయ్




కొత్త జీఎస్‌టీ రేట్లపై సాధ్యమైనంత త్వరగా స్పష్టత వస్తే మొత్తం వాహన పరిశ్రమకు లబ్ధి చేకూరుతుందని, ప్రస్తుత త్రైమాసికంలోనే విలాస కార్లతో విభాగంతో పాటు మొత్తం విక్రయాలు పుంజుకుంటాయని దిగ్గజ సంస్థలు అంచనా వేస్తున్నాయి. సాధారణంగా పండగల సీజన్‌లో విలాస కార్ల విక్రయాలు ఎక్కువగా ఉంటాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో సెప్టెంబరు 3-4 తేదీల్లో జీఎస్‌టీ మండలి భేటీ కానుంది. ఈ సమావేశంలో జీఎస్‌టీ రేట్ల మార్పులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇటీవల జీఎస్‌టీ రేట్లలో మార్పులు చేయనున్నట్లు వచ్చిన మార్పులతో కొనుగో లుదారులు అనిశ్చితిలో పడ్డారని బీఎండబ్ల్యూ ఇండియా గ్రూప్ అధ్యక్షుడు, సీఈఓ హర్దీప్ సింగ్ బరార్ పేర్కొన్నారు. కొనుగోలుదార్ల ఆసక్తి, గిరాకీ బలంగా ఉన్నాయని.. అయితే పన్ను రేట్లలో మార్పులు చేయొచ్చన్న అంచనాలతో వేచి చూసే ధోరణి పాటిస్తున్నట్లు తెలిపారు. దీని వల్ల కొత్త వాహన విక్రయాలపై ప్రభావం పడుతోందన్నారు. అన్ని ప్రయాణికుల విద్యుత్ కార్లను ప్రస్తుత 5 శాతం జీఎస్‌టీ శ్లాబ్‌లోనే ఉంచడం ద్వారా వాటి విక్రయాలను ప్రోత్సాహిస్తున్నట్లు అవుతుందని వెల్లడించారు. జీఎస్‌టీ రేట్ల నుంచి ప్రతికూల ప్రభావం ద్వారా విద్యుత్ కార్ల విక్రయాలు, దేశీయ ఉత్పత్తి లక్ష్యాలు దెబ్బతింటాయన్నారు. సెప్టెంబరు మొదటి వారంలో జీఎస్‌టీపై స్పష్టత రావొచ్చని, తద్వారా వినియోగదారుల విశ్వాసం పెరిగి, గిరాకీ అధికం కావొచ్చని ఆడి ఇండియా హెడ్ బల్బీర్ సింగ్ ధిల్లాన్ అంచనా వేశారు. పండగల సీజన్‌పై కొనుగోలుదార్లలో భారీ అంచనాలు ఉన్నాయని, వచ్చే వారం నుంచి కంపెనీ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను ప్రారంభించనుందని మెర్సిడెస్ బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ పేర్కొన్నారు. జీఎస్‌టీ రేట్లను తగ్గించే దిశగా ప్రభుత్వం సంస్కరణలు చేపట్టనుండటంతో.. కొందరు కొనుగోలుదార్లు తమ కొనుగోలు నిర్ణయాన్ని వాయిదా వేసుకుంటున్నారని విశ్లేషకు లు చెబుతారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ద్వారా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు కొనుగోలు చేయాలనుకునే వారిలో ఈ ధోరణి కనిపిస్తోందని అంటున్నా రు. అయితే ఈ కొనుగోళ్ల వాయిదా తాత్కాలికమేనని, జీఎస్‌టీ రేట్లపై స్పష్టత వస్తే అమ్మకాలు పుంజుకుంటాయని విశ్లేషిస్తున్నారు. ఇందుకు పండగ సీజను కూడా కలిసి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# టాప్-5 క్రికెటర్లలో కోహ్లికి నో ఛాన్స్.. సారీ చెప్పిన డివిలియర్స్




సౌతాఫ్రికా క్రికెట్ దిగ్గజం ఏబీ డివిలియర్స్, టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి మధ్య ఉన్న ఫ్రెండ్‌షిప్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సి అవసరం లేదు. ఐపీఎల్‌లో ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహించినప్పటి నుంచి మొదలైన వారిద్దరి స్నేహ బంధం ఇప్పటికి అలానే కొనసాగుతోంది. అయితే ప్రతీసారి కోహ్లికి సపోర్ట్‌గా ఉండే ఏబీడీ.. ఈసారి మాత్రం కింగ్ అభిమానులను నిరాశపరిచాడు. డివిలియర్స్ ఇటీవల బియర్డ్ బీఫోర్ వికెట్ పాడ్ కాస్ట్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో తాను చూసిన టాప్-5 బెస్ట్ టెస్టు క్రికెటర్లు ఎవరన్న ప్రశ్న హోస్ట్ నుంచి డివిలియర్స్‌కు ఎదురైంది. ఆశ్చర్యకరంగా డివిలియర్స్ ఎంచుకున్న ఆటగాళ్ల జాబితాలో విరాట్ కోహ్లి పేరు లేదు. నేను చాలా మంది దిగ్గజ క్రికెటర్లతో కలిసి ఆడాను. టాప్-5లో అగ్రస్థానం కచ్చితంగా జాక్ కల్లిస్(సౌతాఫ్రికా)కే దక్కుతుంది. ఆ తర్వాత మొహమ్మద్ ఆసిఫ్(పాకిస్తాన్) ఉంటాడు. జీవితంలో నేను ఎదుర్కొన్న అత్యుత్తమ సీమర్ అతడే. ఇక మూడో స్థానం షేన్ వార్న్(ఆస్ట్రేలియా). వార్న్ బౌలింగ్‌ని ఆడటాన్ని ఆస్వాదిస్తా. కానీ అతడి బౌలింగ్‌లో నేను ఎప్పుడూ ఇబ్బంది పడలేదు. అతడు బంతిని రిలీజ్ చేసే విధానం, అతడి హెయిర్ స్టైల్.. వర్ణించడానికి మాటలు చాలవు. ఇక నాలుగో స్థానంలో ఆండ్రూ ఫ్లింటాఫ్(ఇంగ్లండ్) ఉంటాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో కల్లిస్‌కు ఫ్లింటాఫ్ వేసిన యార్కర్ ఇప్పటికీ నాకు గుర్తు ఉంది. నా జీవితంలో నేను చూసిన అత్యుత్తమ యార్కర్ అదే. చివరగా మరో స్థానం మిగిలి ఉంది. ఈ ప్లేస్ ఇండియన్ లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండూల్కర్‌కు ఇవ్వాలనకుంటున్నాను. నేను అతడికి ఒక అభిమానని. సచిన్ బ్యాటింగ్ స్టైల్ చాలా అందంగా ఉంటుందని డివిలియర్స్ పేర్కొన్నాడు. అయితే పక్కన ఉన్న ఇంగ్లండ్ స్టార్ స్పిన్నర్ అదిల్ రషీద్.. కోహ్లికి ఛాన్స్ ఇవ్వలేదని గుర్తించాడు. అందుకు ఏబీడీ స్పందిస్తూ.. సారీ విరాట్. ఇటువంటి ప్రశ్నలకు సమాధానం చెప్పడం చాలా కష్టమని అన్నాడు. కాగా ఇటీవల ముగిసిన వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025లో సౌతాఫ్రికాను డివిలియర్స్ ఛాంపియన్‌గా నిలిపాడు.

# ఒలింపిక్స్ పతకమే టార్గెట్.. రైజింగ్ షూటర్ తనిష్క్




హైదరాబాద్: తెలంగాణ యువ షూటర్ తనిష్క్ మురళీధర్ నాయుడు టాప్ షూటర్‌గా ఎదుగుతున్నాడు. ఈ హైదరాబాదీ క్రీడాకారుడు తాజాగా ముగిసిన ఆసియా జూనియర్స్ షూటంగ్ చాంపియన్‌షిప్‌లో రెండు పతకాలు సాధించాడు. ఒలింపిక్స్‌లో పతకమే టార్గెట్‌గా తనిష్క్ తన ట్యాలెంట్‌కు పదును పెడుతున్నాడు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఆసియా షూటింగ్ పోటీల్లో అతను 25 మీటర్ల స్టాండర్డ్ పిస్తోల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు సాధించాడు. గత రెండేళ్ల నుంచి టాప్ ఫామ్‌లో ఉన్న ఆ షూటర్ ఇప్పుడు ఒలింపిక్స్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాడు. ప్రస్తుతం జూనియర్ స్థాయిలో ఆడుతున్న అతను.. త్వరలోనే సీనియర్స్ కేటగిరీలోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. హైదరాబాద్‌లో ఉన్న ఒలింపిక్ షూటర్ గగన్‌నారంగ్ అకాడమీలో తనిష్క్ శిక్షణ పొందుతున్నాడు. గన్ ఫర్ గ్లోరీ అకాడమీ నుంచి తనిష్క్ రాటుదేలుతున్నాడు. ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడమే కాదు.. ఆ మెగా ఈవెంట్‌లో దేశానికి పతకాన్ని తీసుకురావాలన్న కాంక్షతో ట్రైనింగ్ తీసుకుంటున్నట్లు తనిష్క్ చెప్పాడు. నమస్తే తెలంగాణతో మాట్లాడిన తనిష్క్.. ఇటీవల ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్ ఫలితంపై సంతోషం వ్యక్తం చేశాడు. తన ప్లానింగ్, ప్రిపరేషన్ గురించి అతను వెల్లడించాడు. చాలా నిలకడగా, ఫోకస్డ్‌గా షూటింగ్ ప్రాక్టీస్ కొనసాగిస్తున్నట్లు తనిష్క్ తెలిపాడు. ఖేలో ఇండియా, ప్రాజెక్టు లీప్ ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ కల్పిస్తున్నాయన్నాడు. మును ముందు మరింత ప్రోత్సాహం లభిస్తే, షూటింగ్ ఫీల్డ్‌లో మరిన్ని పతకాలు గెలవడం ఖాయమని తనిష్క్ చెప్పాడు. తనిష్క్ తండ్రి శ్రీనివాస్ రావు. ఆయన భారతీయ నౌకాదళంలో పనిచేసి రిటైర్ అయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉన్న రక్షణశాఖకు చెందిన డిజైన్ ఇంజినీర్ శాఖలో పనిచేస్తున్నారు. షూటర్ తనిష్క్ తల్లి అనురాధ. ఆమె ఇంటిపని చూసుకుంటూ.. కుమారుడిని తీర్చిదిద్దుతున్నారు. తనిష్క్‌కు అన్నిరకాలుగా ఆమె మనోధైర్యాన్ని ఇస్తున్నారు.

# స్పోర్ట్స్


## ప్రత్యర్థుల పాలిట సింహస్వప్నం.. హ్యాట్రిక్ ట్రోఫీలతో సరికొత్త చరిత్ర!



పొట్టి క్రికెట్‌లో సంచలన విజయాలు మామూలే. కానీ, ఒకేఒక జట్టు వరుసపెట్టి టైటిళ్లు గెలవడం మాత్రం దాదాపు అసాధ్యమే. అయితే.. ఒక జట్టు మాత్రం నభూతో నభవిష్యత్ అనేలా.. కొన్ని తరాలు నిలిచిపోయే ప్రదర్శనతో ఔరా అనిపించింది. 'ది హండ్రెడ్ లీగ్' లో తమ ఆధిపత్యాన్ని చాటుతూ వరుసగా మూడో ఏడాటి టైటిల్ కొల్లగొట్టింది. ప్రత్యర్థుల పాలిటి సింహస్వప్నంలా నిలుస్తూ హ్యాట్రిక్ ట్రోఫీతో చెక్కుచెదరని రికార్డు నెలకొల్పింది ఓవల్ ఇన్విన్సిబుల్స్ వన్డే వరల్డ్ కప్‌లో ఆస్ట్రేలియా మాదిరిగా ఈ వంద బంతుల టోర్నీలో అజేయ శక్తిగా ఎదిగిన ఓవల్ జట్టు విజయ ప్రస్థానమిది. ఐపీఎల్ స్ఫూర్తిగా ఇంగ్లండ్ గడ్డపై 'ది హండ్రెడ్ లీగ్' ఏమంట మొదలైందోగానీ.. ఓవల్ ఇన్విన్సిబుల్స్ జట్టు టైటిళ్ల వేటతో దడపుట్టిస్తోంది. 2023 ఆరంభ సీజన్‌లో ఛాంపియన్‌గా నిలిచిన ఓవల్.. నిరుడు కూడా దుమ్మురేపి ట్రోఫీని తన్నుకుపోయింది. ఈ ఏడాది కూడా ఫేవరెట్‌గా బరిలోకి దిగి హ్యాట్రిక్ టైటిల్‌తో నవ చరిత్రకు నాంది పలికింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ట్రెంట్ రాకెట్స్‌కు సామ్ బిల్లింగ్స్ నేతృత్వంలోని ఓవల్ టీమ్ చెక్ పెట్టింది. దాంతో తొలిసారి విజేతగా నిలవాలనుకున్న రాకెట్ జట్టు కల కలగానే మిగిలిపోయింది. మొదట విల్ జాక్స్(72) విధ్వంసంతో 5 వికెట్ల నష్టానికి 168 రన్స్ చేసింది. దాంతో, రాకెట్స్ బ్యాటర్లు లక్ష్యాన్ని తేలికగా ఛేదిస్తారని.. ఈసారి ఓవల్ ఇన్విసిబుల్స్ రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సిందే అని అనుకున్నారంతా. కానీ బౌలింగ్‌లో నాథన్ సోవ్టర్ (3-250)తో ప్రత్యర్థిని దెబ్బకొట్టాడు. దాంతో, రాకెట్స్ టీమ్‌ను 26 పరుగుల తేడాతో మట్టికరిపించిన ఓవల్ జట్టు ముచ్చటగా మూడోసారి ఛాంపియన్‌గా మురిసిపోయింది.

### రెండో జట్టుగా రికార్డు..

పొట్టి క్రికెట్‌లో వరుసగా మూడు టైటిళ్లు గెలుపొందిన రెండో జట్టుగా ఓవల్ ఇన్విసిబుల్స్ అవతరించింది. ఈ జట్టు కంటే ముందు కరీబియన్ టీ20 కప్‌లో ట్రినిడాడ్ టొబాగో ఇలానే హ్యాట్రిక్ టైటిళ్లతో రికార్డు నెలకొల్పింది. దినేశ్ రామ్‌దిన్ నేతృత్వంలోని ట్రినిడాడ్ 2011, 2012, 2013లో ఛాంపియన్‌గా నిలిచింది.





# మంచు విష్ణు ఓటీటీకి టైం ఫిక్స్.. ఎప్పటి నుండి స్ట్రీమింగ్ అంటే..!

మంచు విష్ణు ప్రధాన పాత్రలో మైథలాజికల్ నేపథ్యంలో తెరకెక్కిన భారీ చిత్రం 'కన్నప్ప' థియేటర్లలో మంచి విజయాన్ని నమోదు చేసింది. పాన్-ఇండియా స్థాయిలో రూపొందిన ఈ సినిమాను ఐదు భాషల్లో విడుదల చేశారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో విడుదలైన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ దర్శకుడు అయిన ముఖేష్, 'మహాభారతం' సీరీస్‌తో మంచి గుర్తింపు పొందారు. ఇక ఈ చిత్రానికి మోహన్ బాబు నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. ఈ చిత్రంలో గెస్ట్ రోల్స్ లో మోహన్ బాబు, శివబాలాజీ, ప్రభాస్ (రుద్రుడిగా), అక్షయ్ కుమార్ (శివుడిగా), కాజల్ అగర్వాల్ (పార్వతిగా), మోహన్‌లాల్, శివరాజ్ కుమార్, శరత్ కుమార్, ప్రీతి ముకుందన్,మధుబాల,బ్రహ్మానందం, రఘుబాబు తదితరులు నటించారు. సినిమా అధిక భాగం న్యూజిలాండ్‌లో చిత్రీకరించబడింది. అనేక వాయిదాల తర్వాత చివరకు జూన్ 27న థియేటర్లలో విడుదలైంది. ఓటీటీ రిలీజ్ కోసం ఆతృతగా ఎదురు చూస్తున్న అభిమానులకి గుడ్ న్యూస్ చెప్పారు మేకర్స్. సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ మూవీ స్ట్రీమింగ్ కానుంది. కన్నప్ప సినిమా థియేటర్లలో ఓ మోస్తరు విజయం సాధించింది. అయితే ఈ సినిమా ఓటీటీ విడుదలపై ఎలాంటి అధికారిక సమాచారం లేదు. సాధారణంగా సినిమా విడుదలై 7-8 వారాల వ్యవధిలో ఓటీటీలోకి వచ్చేస్తుంది. అయితే కన్నప్ప విడుదలై దాదాపు 10 వారాలు గడుస్తున్నా ఓటీటీ రిలీజ్‌పై క్లారిటీ రాలేదు.ఎట్టకేలకి ఈ రోజు మేకర్స్ ప్రకటించారు. ఇక ఈ మూవీని థియేటర్స్‌లో మిస్ అయిన వారు ఓటీటీలో చూసి ఎంజాయ్ చేయవచ్చు. ముఖ్యంగా ప్రభాస్ కోసం ఈ మూవీని ఎక్కువగా చూసే ఛాన్స్ ఉంది.




# నీతో అద్భుతమైన జ్ఞాపకాలు.. ఇక గుడ్ బై

విక్టరీ వెంకటేశ్ ఎమోషనల్ అయ్యాడు. తన పెంపుడు శునకం గూగుల్ చనిపోవడంతో బాధపడుతూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టాడు. దానితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు. ఇక వీడ్కోలు అని రాసుకొచ్చాడు. 'మా ప్రియమైన గూగుల్. గత 12 ఏళ్లుగా మా జీవితాల్లో నువ్వు భాగమయ్యావు. ఎంతో ప్రేమని పంచావు. అందమైన జ్ఞాపకాలని ఇచ్చావు. నువ్వే మా సన్‌షైన్. ఇక నీకు వీడ్కోలు. నువ్వు లేని శూన్యత మాటల్లో వర్ణించలేనిది. నేను నిన్ను ఎప్పటికీ మిస్ అవుతూనే ఉంటాను డియర్ ఫ్రెండ్' అని వెంకటేశ్ తన ఇన్ స్టాలో పోస్ట్ పెట్టాడు. దీనికి నటి ఖుష్బూ కూడా కామెంట్ చేసింది. ఓం శాంతి అని రాసుకొచ్చింది. వెంకటేశ్ సినిమాల విషయానికొస్తే ఈ ఏడాది సంక్రాంతికి 'సంక్రాంతికి వస్తున్నాం' అనే సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించాడు. రీసెంట్‌గానే త్రివిక్రమ్‌తో మూవీ చేయబోతున్నట్లు ప్రకటించాడు. ఇది కూడా కుటుంబ కథా చిత్రం అని తెలుస్తోంది. త్వరలో షూటింగ్ మొదలుకానుంది. వచ్చే ఏడాది వేసవిలో ఈ సినిమాని థియేటర్లలో రిలీజ్ చేయబోతున్నారు.



# ఆర్జీవీతో డ్యాన్స్ చేయించిన జగపతి బాబు



టాలీవుడ్ సీనియర్ హీరో జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న జీ తెలుగు రియాలిటీ టాక్ షో జయమ్ము నిశ్చయమ్మురా శ్రోతలను ఎంతగానో అలరిస్తోంది. ప్రతి వారం ప్రత్యేక అతిథులతో వినోదాన్ని పంచే ఈ షోకు తాజా ఎపిసోడ్ మరింత స్పెషల్‌గా మారింది. ఈ వారం గెస్టులుగా సెన్సేషనల్ డైరెక్టర్లు రామ్ గోపాల్ వర్మ (ఆర్జీవీ), సందీప్ రెడ్డి వంగా హాజరై షోకు హైలైట్‌గా మారనున్నారు. ఇద్దరూ సినిమాల పరంగా ఎంత విభిన్నమైన శైలిలో ఉన్నా ఒకే స్టేజ్‌పై కలిసినప్పుడు మాత్రం నవ్వులు, సరదా, కాస్త ఫైర్‌తో ప్రేక్షకులని అలరిస్తుంటారు. తాజాగా షోకి సంబంధించిన ప్రోమో విడుదల కాగా, ఇందులో ఇద్దరూ కలిసి చేసిన చిలిపితనం, జోక్స్, బోల్డ్ కామెంట్లు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా సందీప్ వంగా "ఆర్జీవీ నా ఫేవరెట్ డైరెక్టర్" అని కొన్నిసార్లు చెప్పిన నేపథ్యంలో, వీరిద్దరూ కలిసి మాట్లాడిన అంశాలు ఆసక్తికరంగా మారాయి. ఆర్జీవిని సైతాన్ అని జగపతి బాబు అనడం, డెవిల్-యానిమల్ పక్క పక్కనే ఉంటే ఎంత ముద్దుగో ఉందో అని చెప్పడం ప్రోమోకి హైలైట్‌గా మారాయి.మరోవైపు ప్రోమో మొదట్లో ఆర్జీవి డ్యాన్స్ వేయడం కూడా షోకి హైలైట్. మొత్తానికి ఈ ఎపిసోడ్ మాత్రం ప్రేక్షకులకి ఫుల్ ఎంటర్‌టైనింగ్‌గా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ మాస్ కాంబినేషన్ ఎపిసోడ్‌ను సెప్టెంబర్ 7, ఆదివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారం చేయనున్నారు. ప్రోమో చూసినవాళ్లు మాత్రం .. "ఫుల్ ఎపిసోడ్ ఎప్పుడొస్తుందా?" అంటూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com